

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
బుధవారం 12 మార్చి 2025 14 పేజీలు

# మినరల్ వాటరా... జనరల్ వాటరా...?







- బ్రాండెడ్ కంపెనీ వాటర్‌కు అచ్చు గుద్దినట్టు అనుకరణ
- ఒక అక్షరం తేడా లేబుల్లతో సప్లయ్
- బస్ స్టాండ్ వంటి రద్దీ ప్రాంతాల్లో విక్రయాలు
- నాసిరకం మినరల్ వాటర్‌గా అనుమానాలు

**సూర్య జగిత్యాల**

వేసవి కాలం ప్రారంభం కావడంతో త్రాగు నీటి వినియోగం ఎక్కువయ్యింది. ఈ క్రమంలో వృత్తి రీత్యా, ఇతర వ్యక్తిగత కారణాలతో ప్రయాణం చేసే వారు త్రాగు నీటి కోసం బ్రాండెడ్ కంపెనీ మినరల్ వాటర్‌ను కొనుగోలు చేస్తుంటారు. ముఖ్యంగా బస్ స్టాండ్ వంటి రద్దీ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన స్టాల్ లలో విక్రయించే మినరల్ వాటర్ ను ప్రయాణికులు ఎక్కువగా కొనుగోలు చేసి దాహం తీర్చుకుంటుంటారు. అయితే బస్ స్టాండ్‌లలో ఏర్పాటు చేసిన స్టాల్ లలో బ్రాండెడ్ కంపెనీని పోలి ఉండే లేబుల్‌లతో మినరల్ వాటర్ విక్రయిస్తున్నారు. 2లో..

## లిఫ్ట్ ప్రమాదంలో బెటాలియన్ కమాండెంట్ మృతి

**సూర్య రాజన్న సిరిసిల్ల.**




- 17వ బెటాలియన్ కమాండెంట్ గా విధులు నిర్వర్తిస్తున్న తోట గంగారాం
- లిఫ్ట్ రాకుండానే డోరు తెరుచుకోవడంతో మూడవ అంతస్తు నుండి కింద పడ్డ కమాండెంట్
- తీవ్ర గాయాలతో ఆసుపత్రికి తరలించే లోపే మృతి
- కమాండెంట్ మృతి పట్ల కేటీఆర్ సంతాపం

2లో..

## వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం

- పాల్గొన్న విప్ లక్ష్మణ్ కుమార్, కలెక్టర్ సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్
- వేలాదిగా తరలివచ్చిన భక్తులు

**సూర్య ధర్మపురి:**



దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం దేవస్థానం ఈవో సంకటాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. గోధూళి సుముహూర్త మున స్థానిక బ్రాహ్మణ సంఘం సమీపం లో గల శృంగేరి పీఠాధిపతి కి చెందిన స్థలంలో పూలతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదిక పైన ఆసీనులను చేసి వేద పండితులు బొజ్జ రమేష్ శర్మ, అర్చకులు నంబి శ్రీనివాస్, నేరెళ్ల వంశీలు స్వామి వారి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన వేలాది మంది భక్తులు స్వామి వారి కళ్యాణాన్ని తిలకించి తమ (మిగతా 2లో)



## తెలంగాణకే తలమానికం...
# నిజాం షుగర్స్

**సూర్య మెట్‌పల్లి:-**

- చక్కర ఫ్యాక్టరీ నాశనం చేసిన ఘనత బీఆర్ఎస్‌కే దక్కుతుంది
- ఎన్నికల్లో ఇచ్చిన హామీని కాంగ్రెస్ మర్చిపోయింది
- కాంగ్రెస్ ప్రభుత్వం పసుపుకు రూ. 12వేల మద్దతు ధర ఇవ్వాల్సిందే
- చెరుకు రైతుల కోసం ఉద్యమించేది బీజేపీ పార్టీ మాత్రమే
- బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు చిట్నేని
- చెరుకు రైతులకు మద్దతుగా బీజేపీ మహాధర్నా

2లో..



# మినరల్ వాటరా.....జనరల్ వాటరా......?

**సూర్య జగిత్యాల**

ఆర్టీసీ బస్సులలో నిత్యం ప్రయాణించే వ్యాపారస్తులు, ఉద్యోగులు, ఇతర వృత్తులు చేసుకునేవారు, వివిధ శుభ కార్యాలు, దైవ దర్శనాలకు వెళ్ళేవారు బస్ స్టాండ్ లలోని స్టాల్ లలో ఈ బ్రాండెడ్ మినరల్ వాటర్ కు ఏ మాత్రం తీసిపోని విధంగా ఒకే అక్షరం తేడాతో ఉండే మినరల్ వాటర్ కొనుగోలు చేసి దాహం తీర్చుకుంటున్నారు. అయితే బ్రాండెడ్ కంపెనీలను పోలి ఉండి ఒకే అక్షరం తేడాతో తయారు చేస్తున్న ఈ మినరల్ వాటర్‌ను త్రాగిన తరువాత ఏవైనా దుష్పరిణామాలు ఎదురైతే బాధ్యులేవరనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. జగిత్యాల జిల్లా కేంద్రంలోని కొత్త బస్ స్టాండ్ లో ఆర్టీసీ అధికారులు 32 స్టాల్ లకు అనుమతిచ్చారు. వీటిలో ఎక్కువగా మినరల్ వాటర్ విక్రయానికి అనుమతి పొందారు. అయితే వీరు కిన్లే, బిస్లరీ, టాటా, అక్వాఫీనా వంటి బ్రాండెడ్ కంపెనీల మినరల్ వాటర్ నే విక్రయించాలనే నిబంధనలు ఉన్నాయి. అయితే కొందరు స్టాల్ ల యజమానులు ధనార్జనే ధ్యేయంగా బ్రాండెడ్ కంపెనీలు తయారు చేసే మినరల్ వాటర్ ను అనుకరిస్తూ ఒకే అక్షరం తేడాతో తయారు చేసిన నీటిని విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.

**రెట్టింపు లాభాల కోసం బ్రాండెడ్ ను పోలిన మినరల్ వాటర్ అమ్మకాలు**

జగిత్యాల కొత్త బస్ స్టాండ్‌లో స్టాల్‌ల నిర్వాహకులు రెట్టింపు లాభాల కోసం బ్రాండెడ్ కంపెనీలను పోలి ఉండే మినరల్ వాటర్ అమ్ముతున్నట్టు తెలుస్తోంది. బ్రాండెడ్ కంపెనీ మినరల్ వాటర్ ఒక బాటిల్ అమ్మితే 3 రూపాయలే లాభం ఉండగా బ్రాండెడ్ ను పోలి ఉండే ఒక వాటర్ బాటిల్ ను అమ్మితే సుమారు 11 రూపాయలు లాభం వస్తుండటంతో ఈ వాటర్ బాటిల్ లను అమ్మడానికే మొగ్గు చూపుతున్నారు.

**అక్షరం తేడాతో మినరల్ వాటర్ తయారీ వెనక మతలబు ఏమిటో...?**

బ్రాండెడ్ కంపెనీకి ఒక అక్షరం తేడాతో మినరల్ వాటర్ తయారీ వెనక మతలబు ఏమిటో అనే సందేహాలు జిల్లాలో వ్యక్తం అవుతున్నాయి. నిబంధనల ప్రకారం అన్ని అనుమతులు కలిగి ఉంటే వారి స్వంత బ్రాండ్ తో మినరల్ వాటర్ తయారు చేసి మార్కెటింగ్ చేస్తే ఎవరూ అడ్డు చెప్పరని, బ్రాండెడ్ కంపెనీలు తయారు చేసే కిన్లే వంటి అందరికి తెలిసిన పేరు గల బ్రాండ్ ను ఒక అక్షరం మార్చి కండ్లి, కిల్బే, కిల్లే లుగా మార్చి విక్రయించాల్సిన అవసరం ఏమిటి, దీని వెనక ఏదైనా మతలబు ఉందా అన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.

**బస్‌స్టాండ్‌లోని స్టాల్‌లకు అనధికారిక డీలర్ వాటర్ సప్లయ్**

జగిత్యాల కొత్త బస్ స్టాండ్ లోని స్టాల్ లకు ఓ అనధికారిక డీలర్ బ్రాండెడ్ కంపెనీలను పోలిన మినరల్ వాటర్ సప్లయ్ చేస్తున్నట్టు తెలిసింది. కాగా బ్రాండెడ్ కంపెనీలకు డీలర్ల వ్యవస్థ పటిష్టంగా ఉంటుంది. ఒక ఏరియాలో వాటర్ సప్లయ్ హక్కులు పొందిన డీలర్ మరో చోట వ్యాపారం చేయరాదనే నిబంధన ఉంటుంది. అయితే బ్రాండెడ్ కంపెనీలను పోలి ఉండే మినరల్ వాటర్ సప్లయ్ చేసే వారికి ఎలాంటి నిబంధనలు ఉండవని తెలిసింది. ఏది ఏమైనప్పటికీ వేసవిలో శరీరంలో నీటి నిలువ శాతం తగ్గకుండా ఆరోగ్యం కాపాడుకోవడం కోసం డబ్బులు వెచ్చించి కొనుగోలు చేసే త్రాగు నీరు బ్రాండెడ్ కంపెనీ లవి వాడితేనే సురక్షితమని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు.

**స్టాల్‌లలో నఖిలి ఉత్పత్తులు అమ్మితే టెండర్ రద్దు చేస్తాం**

**- సునీత, జగిత్యాల ఆర్టీసీ బస్ డిపో మేనేజర్**



బస్ స్టాండ్‌లో స్టాల్‌ల నిర్వాహకులు నిబంధనలు అతిక్రమిస్తే టెండర్ రద్దు చేసి డిపాజిట్ జప్తు చేస్తాం. తరచు బస్ స్టాండ్ లో తనిఖీలు నిర్వహిస్తాం. తనిఖీల్లో నఖిలి ఉత్పత్తులు గాని బ్రాండెడ్ కంపెనీలను పోలి ఉండే మినరల్ వాటర్ బాటిల్లు గాని అమ్మినట్టు గుర్తిస్తే అట్టి స్టాల్‌ల నిర్వాహకులపై తగు చర్యలు తీసుకుంటాం.

# తెలంగాణకే తలమానికం... నిజాం షుగర్స్

**సూర్య మెట్‌పల్లి:-**



నిజాం షుగర్ ఫ్యాక్టరీలు తెలంగాణకే తలమానికంగా ఉన్నాయని బీజేపీ రాష్ట్ర నాయకులు, డాక్టర్ రఘు చిట్నేని అన్నారు. మంగళవారం నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ పిలుపు మేరకు పట్టణంలోని పార్టీ కార్యాలయం ఎదుట జాతీయ రహదారిపై రైతులు, రైతు సంఘ ప్రతినిధులతో కలిసి మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు గంటపాటు రహదారిపై బైఠాయించి ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు హాజరై మాట్లాడారు. 1947లో బోధన్ లో నిజాం షుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్ ప్రారంభమైందన్నారు.కొన్ని సంవత్సరాలు చెరుకు రైతులకు లాభదాయకంగా ఉన్న ఎన్డీఎస్ఎల్ ను అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా 201 5లో లే ఆఫ్ ప్రకటించి మూసివేసారన్నారు. దీంతో సుమారు 15 వేల ఎకరాల్లో పంటను చెరుకు రైతులు నష్టపోతున్నారన్నారు. కర్మగారాలను అర్ధంతరంగా మూసి వేయడంతో చెరుకు రైతులకు ఉపాధి లేక వారితో పాటు, వారి పిల్లల సైతం ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందన్నారు.కాగా 2013లోనే బీజేపీ ఆధ్వర్యంలో ముత్యంపేట చక్కర కర్మగారాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని నడిపించాలని డిమాండ్ చేస్తూ మెట్‌పల్లి లో రైతులతో కలిసి పార్టీలకతీతంగా ధర్నా కార్యక్రమం నిర్వహించామని గుర్తు చేశారు. ప్రస్తుతం కర్మాగారం మూతపడడంతో చెరుకు రైతులు దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంట ున్నారన్నారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రా నికి రెండు నవోదయ పాఠశాలలను మంజూరు చేయించిన ఘనత నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ దక్కుతుందన్నారు. ఒకటి కోరుట్ల నియోజకవర్గంలో, మరొకటి జక్రాన్ పల్లిలో మంజూరు చేయించామని, కానీ అక్కడి బోధన్ ఎమ్మెల్యే నిర్లక్ష్యం కారణంగా తాత్కాలికంగా నవోదయ పాఠశాలను ఏర్పాటు చేయలేకపో తున్నామని అన్నారు. జక్రాన్ పల్లిలో కాకుండా బోధన్ ఎమ్మెల్యే అవగాహన లేమితో బోధన్ షుగర్ ఫ్యాక్టరీ భూమిని కేటాయించారని, ఈ నిర్లక్ష్యానికి కారణంగా కేంద్ర ప్రభుత్వం తాత్కలికంగా నవోదయ పాఠశాలను ఏర్పాటు చేయడం నిలిపివేసిందన్నారు.గత, ప్రస్తుత ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా సుమారు పదివేల మంది కార్మిక, కర్షక కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల ఏర్పాటు తాత్కాలికంగా ఆగిపోవడంతో విద్యార్తులు సైతం ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి చెరుకు రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వెంటనే చక్కర ఫ్యాక్టరీని తెరిపించాలని, ఫ్యాక్టరీకి సంబంధించిన భూములను అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని డిమాండ్ చేశారు.ఇదిలా ఉండగా ఆది నుంచి రైతుల సంక్షేమానికి బీజేపీ ఆధ్వర్యంలో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ కృషి చేస్తూనే ఉన్నారని గుర్తు చేశారు. ఆయన కృషి మేరకు పసుపు బోర్డును సాధించుకున్నామని, పసుపు రైతుల సంక్షేమానికి పార్టీ కట్టుబడి ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు, ధర్నా కార్యక్రమ కన్వీనర్, రాష్ట్ర నాయకులు ఏలేటి నరేందర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ చెట్లపల్లి మీనా - సుఖేందర్ గౌడ్, నరేష్, రాష్ట్ర ఓబీసీ ఉపాధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్, బీజేపీ పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్, బీజేపీ నాయకులు, రైతు సంఘం నాయకులు బద్దం శ్రీనివాస్ రెడ్డి, గుంటుక సదాశివ్, వడ్డేపల్లి శ్రీనివాస్, పంచిరి విజయ్, రాజ్ పాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బింగి వెంకటేష్, దొనికెల నవీన్, డాక్టర్ వెంకట్ రెడ్డి, పీసు రాజేందర్ రెడ్డి, బత్తుల శ్రీనివాస్, బొడ్ల నరేష్, గుగ్గిళ్ళ తుకారం గౌడ్, బొడ్ల ఆనంద్, పన్నాల రాఘవరెడ్డి, బొడ్ల గౌతమ్, జక్కుల జగదీష్, సదాశివ్, మహేష్, బొమ్మెల శంకర్, జుంగల ఆనంద్, రమేష్ యాదవ్, శ్రీనివాస్, సుంచు రణధీర్, రాజారెడ్డి, కొయ్యల లక్ష్మణ్, శ్రీధర్ రెడ్డి, చెట్లపల్లి సాగర్, కలాల సాయిచందు, ఇట్యాల నవీన్, కుడుకల రఘు, కలికోట శ్రీకాంత్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బొగ్గు రవాణా ను సమీక్షించిన డైరెక్టర్ సూర్యనారాయణ

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-2 ఏరియా ఓసీపీ-3 ప్రాజెక్ట్ సిహెచ్.పి లో డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య తో కలిసి బొగ్గు రవాణా పై సమీక్షించారు. ఓసీపీ-3 సిహెచ్ పి నుండి రైల్వే వ్యాగన్స్ కు అనుగుణంగా బొగ్గు రవాణా అయ్యే విధంగా ఎప్పటికప్పుడు అధికారులు సమీక్షించాలని అధికారులకు సూచించారు. బొగ్గు రవాణా లక్ష్యాలకు బొగ్గు నిల్వలు అందుబాటులో ఉండే విధంగా చూడాలని అన్నారు. అలాగే బొగ్గు రవాణా అవుతున్న డంపర్ రోడ్డు మార్గం మరియు లైటింగ్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి సుంకరి మధుసూదన్, ఏరియా ఇంజనీర్ నరసింహ రావు, ఎస్ఓటు జీఎం ఏ.రాముడు, సిహెచ్ పి ఇంచార్జ్ సదానందం, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.




## లిఫ్ట్ ప్రమాదంలో బెటాలియన్ కమాండెంట్ మృతి

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

సిరిసిల్ల పట్టణంలో విషాదకర సంఘటన చోటు చేసుకుంది. సిరిసిల్లలోని 17వ బెటాలియన్ లో కమాండెంట్ గా విధులు నిర్వర్తిస్తున్న తోట గంగారాం అనే పోలీస్ అధికారి ప్రమాదవశాత్తు జరిగిన లిఫ్ట్ ప్రమాదంలో మృతి చెందారు. పట్టణంలోని వెంకటరావు నగర్ లో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. సిరిసిల్ల డిఎస్పిని పరామర్శించేందుకు వెళ్లిన కమాండెంట్ గంగారాం తిరిగి వెళ్తుండగా ప్రమాదం జరిగింది. మూడవ అంతస్తు నుండి కిందికి వచ్చేందుకు లిఫ్ట్ కోసం వేచి చూస్తుండగా,లిఫ్ట్ రాకుండానే డోర్ తెరుచుకుంది. లిఫ్ట్ వచ్చిందని భావించిన కమాండెంట్ గంగారాం లోపలికి వెళ్లడంతో మూడవ అంతస్తు నుండి కింద ఉన్న లిఫ్ట్ పై పడి తీవ్ర గాయాల పాలయ్యారు.ఆసుపత్రికి తరలించే లోపే మృతి చెందారు. మృతిచెందిన కమాండెంట్ గంగారం నిజామాబాద్ జిల్లాకు చెందినవారు. గతంలో సచివాలయం చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ గా విధులు నిర్వర్తించారు.

**- జిల్లా అధికారుల సంతాపం**

లిఫ్ట్ ప్రమాదంలో మృతి చెందిన కమాండెంట్ గంగారాం పార్థివదేహానికి జిల్లా కలెక్టర్ తో పాటు పోలీసు ఉన్నతాధికారులు పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. అనుకోకుండా జరిగిన దుర్ఘటన పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కమాండెంట్ కుటుంబ సభ్యులను ఓదార్చారు. కమాండెంట్ గంగారాం పార్థివ దేహానికి నివాళులు అర్పించిన వారిలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఏ ఎస్ పి చంద్రయ్య, డి.ఎస్.పి చంద్రశేఖరరెడ్డి, 1 వ బెటాలియన్ కమాండెంట్ మురళీకృష్ణ, 3వ బెటాలియన్ కమాండెంట్ జమీల్ ఫాష,17వ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ సాంబశివరావు, రాందాస్ లతోపాటు బెటాలియన్ అధికారులు , సిబ్బంది ఉన్నారు.

**- కమాండెంట్ మృతిపట్ల కేటీఆర్ సంతాపం.**

తెలంగాణ సచివాలయ మాజీ సీఎస్ఓ, సిరిసిల్ల 17వ బెటాలియన్ కమాండెంట్ తోట గంగారాం మృతి పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంతాపం వ్యక్తం చేశారు. పోలీసు శాఖ కు ఉన్నతంగా సేవలందిస్తున్న గంగారాం ప్రమాదవశాత్తు జరిగిన లిఫ్టు ప్రమాదంలో మరణించడం బాధాకరమన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



## వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం

(మొదటి పేజి తరువాయి)

మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్య క్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సంగి సత్యమ్మ, ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగనబట్ల దినేష్, ఉపాధ్యక్షులు వేముల రాజేష్, పట్టణ అధ్యక్షులు చీపిరి చెట్టి రాజేష్, చిలుముల లక్ష్మణ్, సుముఖ్, స్తంభంకాడి గణేష్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు పాల్గొన్నారు.

## డైరెక్టర్ కొప్పుల కు ఘన సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ డైరెక్టర్(పి అండ్ పి) గా పదవి బాధ్యతలు స్వీకరించి మొదటి సారి ఆర్జీ-2 ఏరియా కు వచ్చిన కొప్పుల వెంకటేశ్వర్లు ని ఆర్జీ-2 ఏరియా అధికారులు ఘనంగా శాలువాతో సన్మానించి పూల మొక్కను అందించారు. శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిఎం బండి వెంకటయ్య, ఎస్ఓటు జీఎం రాముడు, వర్క్ షాప్ ఎజిఎం ఎర్రన్న, డిజిఎం లు అనిల్ కుమార్, సంతోష్ కుమార్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ మహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

బుధవారం 12 మార్చి 2025



# రాజన్న సిరిసిల్ల జిల్లా రుణ సామర్థ్యం 3,948 కోట్లు

## - బ్యాంకులకు నిర్దేశించిన నాబార్డ్

**సూర్య రాజన్న సిరిసిల్ల**

రాబోయే 2025-26 ఆర్థిక సంవత్సరంలో రాజన్న సిరిసిల్ల జిల్లాకు 3,948 కోట్ల రుణ సాయం అందించాలని జాతీయ వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి బ్యాంకు (నాబార్డు) జిలాలోని బ్యాంకులకి నిర్దేశించింది. గత ఏడాది లక్ష్యం 3,203 కోట్లతో పోల్చితే ఈ సంవత్సరం 23 శాతం ఎక్కువగా రుణాలు అందజేయాలని నాబార్డ్ బ్యాంకులకు సూచించింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్‌ను మంగళవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కలెక్టరేట్ కార్యాలయంలో విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో నాబార్డు జిల్లా అభివృద్ధి మేనేజర్ దిలీప్ చంద్ర, జిల్లా



గ్రామీణ అభివృద్ధి అధికారి బి. శేషాద్రి, లీడ్ జిల్లా మేనేజర్ టి.ఎన్. మల్లికార్జునరావు, జిల్లా సహకార అధికారి రామకృష్ణ పాల్గొన్నారు. దేశ అభివృద్ధి బ్యాంక్‌గా నాబార్డు ప్రతి సంవత్సరం జిల్లా, రాష్ట్ర స్థాయిలో పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్‌లు (పి ఎల్ పి) సిద్ధం చేస్తుంది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకింగ్ వ్యవస్థలో క్రెడిట్ ఫ్లో పెంపొందించేందుకు, విభాగాల వారీగా అభివృద్ధి అవకాశాలను గుర్తించేందుకు, మౌలిక సదుపాయాల అవసరాలను అంచనా వేయటానికి ఈ ప్లాన్‌లు మార్గదర్శక పత్రాలుగా ఉపయోగపడతాయని అన్నారు. రానున్న ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయం రంగానికి 3189 కోట్లు, సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమలకు 612 కోట్లు,ఎగుమతులకు 3 కోట్ల 20 లక్షలు,విద్యా రంగంలో 28 కోట్లు, గృహ నిర్మాణ రంగానికి 40 కోట్లు, సామాజిక మౌలిక సదుపాయాల కల్పనకు 11 కోట్లు, పునరుత్పాదక ఇంధన రంగానికి 31 కోట్లు, ఇతర విభాగాలకు 33 కోట్ల 50 లక్షల రూపాయలను రుణ పరిమితిగా బ్యాంకులకు లక్ష్యం నిర్దేశించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

# విద్యా రంగానికి నిధులను కేటాయించాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**

విద్యారంగానికి 30 శాతం నిధులను కేటాయించాలంటూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అసెంబ్లీ సమావేశాలలో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని జిల్లాలోని వివిధ విద్యార్థి, యువజన, సామాజిక, మహిళ, ప్రజా,తల్లిదండ్రుల సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశాన్ని జిల్లా అధ్యక్షుడు గుండెల్లి కళ్యాణ్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి హాజరైన వ్యక్తులు యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పర్కాల రవీందర్,జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు సంపత్ కుమార్,డివైఎఫ్ఐ జిల్లా



కార్యదర్శి మల్లారపు అరుణ్ కుమార్,కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి నాగరాజు,ఐద్వా జిల్లా కార్యదర్శి జవ్వాజి విమల, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ముశం రమేష్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందనీ వచ్చే అసెంబ్లీ సమావేశాలలో విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలని కోరారు.పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని,ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణకు, విద్యాశాఖకు మంత్రిని నియమించాల ని,ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వస్తువులను, ఉపాధ్యాయ పోస్టులను,విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి నిధులు పెంచాలి కోరారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం అమలుచేసి ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు.లేనియెడల భవిష్యత్తులో ఉద్యమ కార్యచరణ రూపొందించుకొని విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జాలపల్లి మనోజ్ కుమార్,గర్ల్స్ కన్వీనర్ సంజన,జిల్లా కమిటీ సభ్యులు సాయి భరత్,నాయకులు శ్రీధర్,తల్లి దండ్రుల,సంఘం నాయకులు సత్యం,రవి, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పంట పొలాలను సందర్శించిన జిల్లా ఏరువాక కరీంనగర్ శాస్త్రవేత్తలు

**సూర్య బోయినపల్లి**

మండలంలోని మర్లపేట గ్రామములోని రైతులు సాగు చేస్తున్న వరి పంట పొలాలను పరిశీలించి జిల్లా ఏరువాక కేంద్రం (డాట్ సెంటర్), కరీంనగర్ శాస్త్రవేత్తలు, మండల వ్యవసాయ అధికారిని రైతులకు తగు సూచనలు చేశారు. యాసంగి వరిలో కాండం తొలిచే పురుగు మరియు అగ్గి తెగులు లక్షణాలను కూడా గమనించడం అయినది. వరి పంటలో ఆశించే కాండం తొలిచే పురుగు నివారణకు 60 మి.లీ. క్లోరాంట్రానిలిప్రోల్ మందుని లేదా 400 గ్రాముల కార్టప్ హైడ్రో క్లోరైడ్ మందుని లేదా



120 మి.లీ. ఐసోసైక్లోసీరమ్ మందుని ఒక ఎకరా పొలానికి పిచికారి చేయాలి. అలాగే అగ్గి తెగులు సోకిన పంట పొలాల్లో తాత్కాలికంగా యూరియా వేయడం ఆపివేయాలి. తరువాత ఈ తెగులు నివారణకు ఐసోప్రోతయోలిన్ 300 మి. లీ. మందును ఎకరాకు పిచికారి చేయాలి. ఒకవేళ అగ్గి తెగులు ఉధృతి ఎక్కువగా ఉన్నచో టెబుకోనజోల్ం ట్రైఫ్లాక్సిస్ట్రోబిన్ 0.4 గ్రాముల లేదా పికాక్సీ స్ట్రోబిన్ం ట్రై సైక్లోజల్ 400 ml మందుని ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. అదేవిధంగా గింజ మచ్చ తెగులు గమనించినట్లయితే ప్రోపికొనజోల్ 200 ml మందుని ఎకరాకు పిచికారి చేసుకోవాలి. ఈ క్షేత్ర సందర్శనలో జిల్లా ఏరువాక కేంద్రం, కరీంనగర్ కోఆర్డినేటర్ డా. కె.మదన్ మోహన్ రెడ్డి మరియు శాస్త్రవేత్త డా.ఏం. రాజేంద్ర ప్రసాద్, మండల వ్యవసాయ అధికారిని ప్రణీత, రైతులు పాల్గొన్నారు.

## గిఫ్ట్ ఏ స్మైల్... పదో తరగతి విద్యార్థులకు కేటీఆర్ చిరుకానుక...

### - విద్యార్థులకు ప్యాడ్ లు, పెన్నులు పంపిణీ చేసిన బిఆర్ఎస్ నేతలు

**సూర్య గంభీరావుపేట**

ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్యే కేటీఆర్ మంగళవారం చిరుకానూక అందించారు. మండలంలోని పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షలు రాయడానికి ప్యాడ్లు పెన్నులు స్థానిక బిఆర్ఎస్ నాయకులు పంపిణీ చేశారు. గిఫ్ట్ ఏ స్మైల్ పేరుతో గత సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా విద్యార్థులకు అందజేశారు. మంగళవారం మండల వ్యాప్తంగా 14 ప్రభుత్వ పాఠశాలల్లో 518 మంది విద్యార్థులకు ప్యాడ్లు పెన్నులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ



ఫలితాలు సాధించాలని మాజీ మంత్రి కేటీఆర్ ఆకాంక్షించారని పరీక్ష రాయబోతున్న పదో తరగతి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపినట్లు బిఆర్ఎస్ నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాపగారి వెంకటస్వామి, గౌడ్ పట్టణ అధ్యక్షుడు పెద్దవేని వెంకట్ యాదవ్, మండల యూత్ అధ్యక్షుడు ఎడబోయిన రత్నాకర్‌లతో పాటు పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌పై ఆరోపణలు చేస్తే తగిన బుద్ధి చెబుతాం

**సూర్య సిరిసిల్ల టౌన్**




కేటీఆర్‌పై అసత్య ఆరోపణలు చేస్తే తగిన బుద్ధి చెబుతామని బిఆర్ఎస్ నాయకులు కంచర్ల రవి గౌడ్ అన్నారు.తెలంగాణ భవన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేటీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఆంధ్రప్రదేశ్ మాజీ ఎమ్మెల్సీ టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్ధ వెంకన్న మాట్లాడిన మాటలు వెనక్కి తీసుకోవాలని తక్షణమే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.ఏమైనా రాజకీయం చేయాలనుకుంటే ఆంధ్ర ప్రదేశ్‌లో చేసుకోవాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్, కొడం వెంకటేష్, నవీన్, రుద్రవీణ సుజిత్, గాజుల మహేష్, అడుచర్ల సాయి,కాసర్ల వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బీసీ సంఘం గర్జనపల్లి గ్రామకమిటీ ఎన్నిక

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం గర్జనపల్లిలో గ్రామంలో బీసీ సంఘం నూతన కార్యవర్గం ఇవాళ ఎన్నుకున్నారు. గ్రామకమిటీ అధ్యక్షుడిగా పెంట మల్లేశం, ఉపాధ్యక్షుడిగా చిరంజీవి, దండు మల్లేశం, ప్రధాన కార్యదర్శిగా గుమ్మడి రాజు, కార్యదర్శిగా దుంపటి భాస్కర్, సలహాదారుగా శనిగరం మల్లేశం, దసరా సత్తయ్య ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

## రామాలయాన్ని సందర్శించిన జిల్లా విద్యాధికారి

**సూర్య గంభీరావుపేట**



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని అతి పురాతనమైన 700 ఏళ్ల చరిత్ర గల శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంను జిల్లా ఇన్చార్జ్ విద్యాధికారి జనార్దన్ రావు ఆదివారం రాత్రి సందర్శించారు. ఆలయంలో స్వామివారిని కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి దేవాలయ చరిత్రను తెలుసుకున్నారు. వీరితో మండల విద్యాధికారి సంటి గంగారం, ఆలయ కమిటీ చైర్మన్ మల్లుగారి నర్సయ్య గౌడ్, ఉపాధ్యాయులు మనోహర్ రెడ్డి, పంతుల వారి శంకర్, పొన్నాల బాల్రెడ్డి, బాలకిషన్, ఆలయ కమిటీ సభ్యులు కిషన్, విజేందర్ రెడ్డి, అక్క పెల్లి బాలయ్య, సంతోష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్స్ పెన్నులు అందజేత

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో 66 మంది పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు, కేటీఆర్ ఆధ్వర్యంలో గిఫ్ట్ ఏ స్మైల్‌లో భాగంగా పరీక్షల ప్యాడ్ పెన్నులు బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బండి జగన్ ఆధ్వర్యంలో అందించారు.మండలంలో 520 మంది విద్యార్థిని, విద్యార్థులకు ప్యాడ్స్,పెన్నులు అందజేయడం జరుగుతుంది. విద్యార్థులకు ఉపయోగకరంగా ఉండే ప్యాడ్,పెన్నులు ఉపయోగించుకొని పరీక్షలు బాగా రాసి మంచి ఉత్తీర్ణత సాధించాలని ఈ సందర్భంగా వక్తలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గజభీంకార్ రాజన్న,మాజీ ఎంపీపీ పడిగల మానస రాజు,మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య, భానుమూర్తి, అనిల్, రమేష్తిరుపతి, లింగం,కనకరాజు, రమణ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్ నారాయన, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో ఇసుక స్టాక్ పాయింట్ ఏర్పాటు చేయాలి

## - ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**సూర్య జగిత్యాల**

జగిత్యాలలో ఇసుక స్టాక్ పాయింట్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. మంగళవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జగిత్యాల పరిసర ప్రాంతాల్లో ఇసుక క్వారీలు లేకపోవడం తో ఇసుక అందుబాటులో లేక ఇబ్బంది గా మారిందన్నారు. గతంలో రామాలయం వద్ద ఇసుక స్టాక్ పాయింట్ ఏర్పాటు చేసి, నిర్వహణ లోపంతో మూసివేశారు. నిర్మాణ రంగానికి ఇసుక అందుబాటులో లేకపోవడంతో నిర్మాణ రంగం కుంటు పడుతోంది అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇసుక అందు



బాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించింది. ఇసుకను అందుబాటులోకి తీసుకు వచ్చేందుకు ధర్మ శాల స్థలంలో ఇసుక స్టాక్ పాయింట్ ఏర్పాటు చేయాలి అన్నారు. జిల్లాలో అక్రమ ఇసుక రవాణా, ఇసుక డంపులను అరికట్టడంలో జిల్లా కలెక్టర్ చొరవ అభినందనీయం అన్నారు. నిర్మాణ రంగానికి కీలకమైన ఇసుక స్టాక్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ కు లేఖ రాసీ, మాట్లాడానని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. నిర్మాణ రంగంలో ఇసుక ప్రాధాన్యతను వివరిస్తూ సిరిసిల్ల క్వారి నుండి ఇసుక తీసుకు వచ్చి, ఇసుక స్టాక్ పాయింట్ ఏర్పాటు చేయాలనీ ఈ మేరకు కలెక్టర్, మినరల్ డెవలప్మెంట్ అధికారులకు లేఖ రాశానన్నారు. పదవితో సంబంధం లేకుండా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల్లో ఒకడిగా సేవలు అందిస్తాను అన్నారు. ఈ సమావేశంలో నాయకులు కంటాల శ్రీనివాస్, బండ శంకర్, దుర్గయ్య, భారీ తదితరులు పాల్గొన్నారు.

# నిఖిల్ భరత్ విద్యార్థినికి డాక్టరేట్...

**సూర్య మెట్‌పల్లి**



పట్టణంలోని నిఖిల్ భరత్ కాన్వెంట్ హై స్కూల్లో నర్సరీ నుండి 10వ తరగతి వరకు విద్యను అభ్యసించిన ఎస్. రచన వ్యవసాయ పరిశోధనలో పీహెచ్డీ పూర్తి చేసి డాక్టరేట్ను అందుకున్నారు. రచన ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా రాష్ట్ర అగ్రికల్చర్ యూనివర్సిటీ నుండి న్యూట్రిషన్ పరిశ్రమలో డాక్టరేట్‌ను పొందారు. రచన సాదించిన విజయానికి పాఠశాల ప్రిన్సిపాల్ వి బి మహర్షి అభినందిచారు. రైతు కుటుంబానికి చెందిన చురుకైన విద్యార్థిని పాఠశాల దశ నుండి వ్యవసాయం పట్ల ఎక్కువ మక్కువ చూపించేదని. పాఠశాలలో నిర్వహించిన ప్రతి సెమినర్స్‌లో ఎప్పుడు వ్యవసాయం మీద మాట్లాడేవారని. తనకు వ్యవసాయంలో పరిశోదనలు చేసి ఆదునిక వ్యవసాయంలో ఇంకా ఎక్కువ ఉత్పత్తులను పెంచాలని తపనతో యంఎస్సి అగ్రికల్చర్ చేసి అదే యూనివర్సిటీ నుండి పి హెచ్ డి చేసి జిల్లాలోనే న్యూట్రిషన్‌లో పి హెచ్ డి పొందిన ఏకైక మహిళగా నిలిచారని. ప్రస్తుతం తాను నేషనల్ ఇన్ డిగ్రీ ఆఫ్ సీనియర్ రిసెర్చ్ సైంటిస్ట్‌గా కొనసాగుతున్నారు. భావిష్యత్తులో ఇంకా ఎన్నో నూతన పరిశోధనలు చేసి న్యూట్రిషన్ అభివృద్ధికి ద్రోహదపడాలని ఆకాంక్షించారు. రచనను పాఠశాల విద్యార్థి దశ నుండి ప్రోత్సహించిన ప్రధానోపాధ్యాయురాలు సి హెచ్ అనిత ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

# శాంబాజీ మహారాజ్‌కి ఘన నివాళులు

**సూర్య కోరుట్ల టౌన్**



శ్రీ చత్రపతి శంభాజీ మహారాజ్ వర్ధంతి సందర్భంగా కోరుట్ల సరస్వతీ శిశు మందిర్ విద్యార్థులు శంభాజీ మహారాజుకి నివాళులు అర్పించి, లక్ష్మీ థియేటర్లో ఛావా సినిమాను వీక్షించడమైనది. ఈ అవకాశం కల్పించిన సనాతన ధర్మ పరిషత్ మరియు జనసేన నాయకులకు ప్రత్యేక అభినందనలు తెలియజేయడం జరిగింది. అలాగే సరస్వతి శిశు మందిర్ స్కూలుకు పూర్వ వైభవం తీసుకొచ్చి విద్యార్థినీ విద్యార్థులకు దేశభక్తిని, సనాతన ధర్మాన్ని ప్రతిరోజు వారికి అర్థమయ్యేలా చెబుతూ కార్పోరేట్ స్కూల్లకు దీటుగా సరస్వతీ శిశు మందిరాన్ని నడిపిస్తూ విద్యార్థినీ, విద్యార్థులను దేశభక్తులుగా, ధర్మ భక్తులుగా తీర్చిదిద్దుతున్న సరస్వతీ శిశు మందిర్ స్కూల్ యాజమాన్యానికి సనాతన ధర్మ పరిషత్ మరియు జనసేన నాయకులు ప్రత్యేక అభినందనలు తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు వడ్లకొండ రాజగంగారం, చెట్పల్లి శంకర్, ముదిగొండ రాజేశం, ప్రబంధకారిణి సభ్యులు వనపర్తి చంద్రమోహన్, కొండబత్తిని అమర్నాథ్, పాఠశాల ప్రధానాచార్యులు గోపు వెంకటేష్, కరస్పాండెంట్ నీలి శ్రీనివాస్ మరియు పూర్వ విద్యార్థులు యెన్నం కిషోర్, వారి మిత్రులు పాల్గొనడం జరిగింది.



# ప్రభుత్వాలు మారినా రైతుల రాతలు మారడం లేదు

## - రైతు సంఘం నాయకులు - పసుపు మద్దతు ధర కోసం రైతుల ధర్నా

**సూర్య మెట్‌పల్లి**



ప్రభుత్వాలు, నాయకులు మారిన రైతుల తలరాతలు మాత్రం మారలేదని జగి త్యాల జిల్లా అఖిలపక్ష రైతు సంఘ నాయకులు అన్నారు మంగళవారం పసుపుకు మద్దతు ధర చెల్లించాలని డిమాండ్ చేస్తూ పట్టణంలో ధర్నాకు దిగారు. వ్యవసాయ మార్కెట్ యార్డ్ నుండి శాస్త్రి చౌరస్తా వరకు ర్యాలీగా వచ్చి ధర్నాకు దిగి ఇటీవల మరణించిన రైతు ఉద్యమ నాయకుడు ముత్యాల మనోహర్ రెడ్డి ఆత్మ శాంతి కోసం రెండు నిముషాలు మౌనం పాటించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్ జిల్లాలో ప్రధాన పంట అయినా పసుపుకు మద్దతు ధర ప్రకటించాలని కోరుతున్నా మన్నారు. పసుపు బోర్డు వచ్చిందని సంతోష పడాలో.. రైతుకు మద్దతు ధర లేదని బాధపడాలో..అర్థం కాని పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. ఎన్నడూ లేని విధంగా పసుపు కేవలం 5 వేల ధర ఉండడం బాధాకరమని అన్నా రు. రైతుల బతుకు మారాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే పసుపు మద్దతు ధర ప్రకటించాలని,మాది రైతు ప్రభుత్వం అని చెప్పుకోని పదవులు పొంది గద్దెనెక్కటమే తప్ప రైతులకు ఒరిగింది ఏమిలేదని పేర్కొన్నారు. రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు పసుపుకు కనీస మద్దతు ధర 15 వేల రూపాయ లు కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే మార్కెట్ ఇంటర్వేషన్ స్కీమ్‌లో పసుపును కలుపాలని అన్నారు. ఈ మహాధర్నా కార్యక్రమంలో జగిత్యాల జిల్లాలోని రైతులు పాల్గొన్నారు.

# వేసవి కాలంలో మొక్కల సంరక్షణకు జాగ్రత్తలు తీసుకోవాలి

**సూర్య సారంగాపూర్**



వేసవికాలం సమీపిస్తున్నందున వేసవికాలంలో మొక్కల సంరక్షణ కొరకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సారంగాపూర్ ఎంపీడీవో చౌడారపు గంగాధర్ అన్నారు. మంగళవారం సారంగాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పల్లి, రేచపల్లి గ్రామంలో నర్సరీలను పరిశీలించారు. గ్రామాల్లో ఉపాధి హామీ పనుల్లో డిమాండ్ మేరకు లేబర్ వచ్చేటట్లు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. శానిటేషన్ విషయంలో నిర్లక్ష్యం వహించవద్దని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. అలాగే మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ సిబ్బందితో ఎంపీడీవో చౌడారపు గంగాధర్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంటి పన్నులు సకాలంలో వసూలు చేయాలని కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి సలీం, ఏపీఎం శ్రీలత, పంచాయతీ కార్యదర్శి సర్వ శ్రేష్ట, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ అడ్లూరి

## - అన్నదానానికి రూ. 20 వేలు విరాళం అందజేసిన అడ్లూరి

## - అన్నదాన సేవలో కలెక్టర్ సత్యప్రసాద్

**సూర్య ధర్మపురి**



ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్‌లు పాల్గొన్నారు. దేవస్థానం ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం దాతల సహాయంతో ఓల్డ్ టీటీడీ ధర్మశాలలో ఏర్పాటు చేసిన ఉచిత అన్నదాన కార్యక్రమంలో మంగళవారం భక్తులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా అన్నదానానికి తన వంతుగా 20 వేల రూపాయల విరాళాన్ని అందజేశారు. ప్రతి సంవత్సరం ఇదే విధంగా దేవాలయ అన్నదానానికి విరాళాన్ని అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగన బట్ల దినేష్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు వేముల రాజేష్, దేవస్థాన ఇఓ సంకటాల శ్రీనివాస్, సిఐ రామ్ నర్సింహారెడ్డి, ఎస్సై ఉదయ్ కుమార్, అధికారులు, ప్రజా ప్రతినిధులు భక్తులు పాల్గొన్నారు.

# పోలీస్ కవాతు నిర్వహించడంలో బ్యాండ్ ప్రాముఖ్యత అవసరం

## - జిల్లా ఎస్పి అశోక్ కుమార్

**సూర్య జగిత్యాల**



భావోద్వేగాలకు తగ్గట్టుగా సంగీత భానులను వినిపించే బ్యాండ్ పోలీసు శాఖలో ఎంతో ప్రాధాన్యత కలిగినదని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ అన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయంలో ఎస్పి చేతులమీదుగా పోలీస్ బ్యాండ్ సిబ్బందికి స్పోర్ట్ డ్రెస్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ పోలీస్ కవాతు ఉత్సాహంగా నిర్వహించడంలో బ్యాండ్ ప్రాముఖ్యత చాలా అవసరం అని పోలీస్ బ్యాండ్ పోలీసు శాఖలో ఎంతో ప్రాధాన్యత కలిగిన భాగంగా నిలుస్తుందని ఇది కేవలం సంగీత బృందంగా కాకుండా, రాష్ట్ర జాతీయ స్థాయిలో జరిగే అధికారిక వేడుకలు స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవం, అమరవీరుల దినోత్సవం, పోలీసు పరేడ్‌లు, గౌరవ వందన కార్యక్రమాల్లో పోలీస్ బ్యాండ్ ప్రదర్శనలు ప్రధాన ఆకర్షణగా ఉంటాయని అన్నారు. పోలీస్ శాఖలో పనిచేసే సిబ్బందితో పోలీస్ బ్యాండ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నరు. ఈ మధ్యకాలంలో జరిగిన కార్యక్రమంలో పోలీస్ బ్యాండ్ పనితీరు ప్రశంసనీయంగా ఉందని ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో మరింత ఉత్సాహంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమం అదనపు ఎస్పి బీమ్ రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ వేణు బ్యాండ్ సిబ్బంది పాల్గొన్నారు.

# వరి పైరును పరిశీలించిన వ్యవసాయాధికారి

**సూర్య మేడిపల్లి/భీమారం**



మండలంలోని కమ్మరిపేట, భీమారం గ్రామాలలోని వరి పొలాలు మంగళవారం రోజు మండల వ్యవసాయాధికారి మహమ్మద్ షాహిద్ ఆలీ పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి రైతులతో మాట్లాడారు. వరి మడులలో నీరు ఉండేలా విధంగా నీటిని పొదుపుగా వాడుకొంటూ విడతల వారీగా వరికి నీటిని అందించటం వలన రైతులు అధిక దిగుబడి పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ సురేందర్ నాయక్ ,రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు

**సూర్య రాయికల్**



రాయికల్ మండలంలోని ఇటిక్యాల మోడల్ స్కూల్లో ఆర్ బి ఎస్ కే, జిల్లా అందత్వ నివారణ సమితి ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఇట్టి శిబిరంలో 17 మందికి వక్రీభవన సమస్య ఉందని నిర్ధారించారు. వారికి కళ్లద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ బి ఎస్ కే డాక్టర్ కే రేవతి, డాక్టర్ నరేంద్ర, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రమేష్, పంచాయతీ కార్యదర్శి రాజేష్, ఏఎన్ఎం జ్యోతి, భాగ్య లక్ష్మి, వనిత, రజిత, ఫార్మసిస్ట్ గౌతమి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని**



పట్టణంలోని ప్రధాన చౌరస్తా సమీపంలో నిర్మించ తలపెట్టిన నూతన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను మంగళవారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ప్రారంభించారు. ఇట్టి భూమి పూజ కార్యక్రమంలో రాజ్ ఠాకూర్ తోపాటు ఆయన సతీమణి మనాలి ఠాకూర్, సింగరేణి ఆర్జీ-1 ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రధాన చౌరస్తాలో ఉన్న సింగరేణి క్వార్టర్స్ తొలగించి ఆ స్థానంలో దాదాపుగా రూ.15 కోట్ల తో నూతన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రాబోయే ఆరు నెలల కాలంలో పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు. ఈ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణంతో పట్టణ ప్రధాన చౌరస్తా రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని, అంతేకాకుండా రూ.23 కోట్ల తో డబుల్ రోడ్ ల నిర్మాణం కూడా జరుగుతుందని చెప్పుకొచ్చారు. అలాగే రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటుకు నిధులు విడుదల అయినట్లు తెలిపారు. దీంతో రామగుండం నియోజకవర్గ ప్రజలకు కార్పోరేట్ స్థాయి ఉచిత విద్య అందుతుందని వివరించారు. అంతేకాకుండా రూ.45 వేల కోట్లతో 1x8 మెగావాట్ సామర్థ్యం గల పవర్ ప్రాజెక్ట్, మేడిపల్లిలో రూ.400 కోట్లతో పంప్డ్ స్టోరేజి సోలార్ పవర్ ప్రాజెక్ట్ సింగరేణి ద్వారా త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ దాని అనుబంధ సంఘాల నాయకులు నాయకులు మహంకాళి స్వామి, బొంతల రాజేష్, పెద్దెల్లి తేజస్విని ప్రకాష్, పొలసాని శ్రీనివాస్, సింగరేణి అధికారులు కిరణ్ బాబు, అంజనేయులు, ఆంజనేయ ప్రసాద్, వర ప్రసాద్, హనుమంత రావు, దుర్గ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు, క్రిటికల్ మినరల్స్ మైనింగ్ లో పరస్పర సహకారం

## -ఎన్ఎండీసీ, సింగరేణి నిర్ణయం

**సూర్య, సెంటినరీ కాలనీ**




బొగ్గు రంగం లో సుదీర్ఘ అనుభవం ఉన్న సింగరేణి దేశ అవసరాల దృష్ట్యా క్రిటికల్ మినరల్స్ మైనింగ్ లోకి అడుగు పెట్టాలని కృత నిశ్చయంతో ఉందని, ఈ నేపథ్యంలో గత 60 ఏళ్లుగా ఖనిజాల ఉత్పత్తిలో అంతర్జాతీయ అనుభవం ఉన్న జాతీయ ఖనిజాభివృద్ధి సంస్థ (ఎన్ఎండీసీ) తో కలిసి నడిచేందుకు సంసిద్ధంగా ఉన్నామని సింగరేణి సీఎండీ నేనావత్ బలరాం నాయక్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం సింగరేణి డైరెక్టర్లు, ఉన్నతాధికారులతో కలిసి ఎన్ఎండీసీ సీఎండీ అమితావ ముఖర్జీ మరియు ఆ సంస్థ డైరెక్టర్లతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా విదేశాల్లో క్రిటికల్ మినరల్స్, ఇతర ఖనిజాల మైనింగ్ లో అపార అనుభవం ఉన్న ఎన్ఎండీసీ సహకారం తమకు ఎంతగానో దోహదపడుతుందని సీఎండీ నేనావత్ బలరాం నాయక్ అభిప్రాయ పడ్డారు. క్రిటికల్ మినరల్స్ మైనింగ్ లో మేథో విజ్ఞానాన్ని పంచుకునేందుకు ఐఐటీ- హైదరాబాద్ తో ఒప్పందం చేసుకున్నామన్నారు. ఈ సందర్భంగా బొగ్గు ఉత్పత్తిలో సింగరేణి సాంకేతికత, మానవ వనరుల పై ప్రత్యేక ప్రజెంటేషన్ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో చేపడుతున్న సింగరేణి వ్యాపార విస్తరణ చర్యలను వివరించారు. ఎన్ఎండీసీ సీఎండీ అమితావ ముఖర్జీ మాట్లాడుతూ దేశ ఇంధన అవసరాలు తీర్చడం లో సింగరేణి, ఖనిజ వనరులను జాతికి అందించేందుకు ఎన్ఎండీసీ లు దశాబ్దాలుగా సేవలు అందిస్తున్నాయన్నారు. ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణికి సహకరించేందుకు ఎప్పుడూ సంసిద్ధంగా ఉంటామన్నారు. రానున్న రోజుల్లో తాము చేపట్టబోయే ప్రాజెక్టుల్లో సింగరేణి ని సహ భాగస్వామిగా చేసుకునే అవకాశాలను పరిశీలిస్తామన్నారు. అలాగే జార?ండ్ లో తమకు దక్కిన బొగ్గు బ్లాక్ లోనూ అవసరమైతే సింగరేణి సహకారం తీసుకుంటామన్నారు. పరస్పర సహకారంతో ముందుకు వెళ్లడానికి సంసిద్ధంగా ఉన్నామన్నారు. ఈ సమావేశంలో ఎన్ఎండీసీ డైరెక్టర్లు విశ్వనాథ సురేష్ (కమర్షియల్), వినయ్ కుమార్ (టెక్నికల్) , జయ్ దీప్ దాస్ గుప్తా (ప్రొడక్షన్), ప్రియదర్శిని గడ్డం(పర్సనల్), సింగరేణి డైరెక్టర్లు ఎల్.వి.సూర్యనారాయణ (ఆపరేషన్స్), కొప్పుల వెంకటేశ్వర్లు(పి అండ్ పి), ఈడీ(కోల్ మూమెంట్) ఎస్ డిఎం సుభాని, జీఎం(ఫైనాన్స్) సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

# కుంభమేళ బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

## -మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కుంభమేళ బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు అన్నారు. మంథని నియోజకవర్గానికి చెందిన వారు ఉత్తర ప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ లో జరిగిన కుంభమేళకు వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో ఫిబ్రవరి 28వ తేదీన జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కరీంనగర్ లోని రెనే హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న రామగిరి మండలం నాగేపల్లి గ్రామానికి చెందిన నేరెళ్ల విజయ్ కుమార్ ను సోమవారం మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శించారు. విజయ్ కుమార్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. కుంభమేళా బాధితులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# చదవడంలో వెనుకబడిన విద్యార్థులపై శ్రద్ధ తీసుకోవాలి

## - ఎ ఎఫ్ ఎల్ ఎన్ జిల్లా రిసోర్స్ పర్సన్ నల్ల రవి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



ఆంగ్లము, తెలుగు, గణితాంశాలలో వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా రిసోర్స్ పర్సన్ రవి అన్నారు. మంగళవారం కాల్వ శ్రీరాంపూర్ మండలం ముట్లపల్లి ప్రాథమిక పాఠశాలను ఆయన ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష విద్యారంగం మీద ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని, విద్యార్థులు 100 శాతం సామర్థ్యాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. పాఠశాలను సందర్శించి, ఒకటి నుండి ఐదు తరగతుల విద్యార్థుల ప్రతిభ అంశాలను పరీక్షించి సంతృప్తి వ్యక్తపరిశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పులి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయురాలు అనిత పాల్గొన్నారు.

# కుల గణన చేపట్టడం చారిత్రాత్మకమం

## కుల గణన నిర్ణయానికి విశ్వబ్రాహ్మణుల మద్దతు

## విశ్వబ్రాహ్మణ-విశ్వకర్మ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**- విశ్వబ్రాహ్మణ-విశ్వకర్మ ఐక్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రోజు భిక్షపతి**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కుల గణన చేపట్టడం చారిత్రాత్మకమని విశ్వబ్రాహ్మణ-విశ్వకర్మ ఐక్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రోజు భిక్షపతి అన్నారు. మంగళవారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అద్యక్షుడు భిక్షపతి మాట్లాడుతూ 'మేము ఎంతో మాకు అంతా' అనే నినాదంతో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ముఖ్యమంత్రి నిర్ణయించడం హర్షణీయమన్నారు. గత నాలుగు రోజుల క్రితం టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. టీపీసీసీ అధ్యక్షుడు సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారని చెప్పారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లో వివాదాల జోలికి పోకుండా రాష్ట్ర నాయకులతో కలిసి ముఖ్యమంత్రిని కలిసి కార్పొరేషన్ ఏర్పాటు చేసి పాలకమండలిని నియమించి నిధులు మంజూరు చేయాలని కోరనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు భీమోజు సురేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెల్లోజు రాజు, జిల్లా గౌరవ అధ్యక్షులు ముల్కల గోవర్ధన్ శాస్త్రీ, జిల్లా ప్రదాన కార్యదర్శి రామగిరి రాజమౌళి, వరంగల్ జిల్లా అద్యక్షుడు శృంగారపు వెంకటేశ్వర్లు, పట్టణ అద్యక్షుడు నాగులమల్యాల ప్రసాద్, అబ్బోజు కోటయ్య, నూతి రవిందర్ చారీ, గర్రెపల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గోన్నారు.

# పథకాలు సాధించిన విద్యార్థులను అభినందించిన కలెక్టర్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం వెన్నంపల్లి గ్రామానికి చెందిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఆదివారము పెద్దపెల్లిలో నిర్వహించిన ఫస్ట్ నేషనల్ ఓపెన్ కరాటే కుంపు ఛాంపియన్స్ 2025 పోటీలో పాల్గొని ప్రతిభ చాటి పథకాలు సాధించిన విద్యార్థులను పెద్ద పెల్లి కలెక్టర్ శ్రీ కోయ హర్ష అభినందించారు. ఈ పోటీలో పాల్గొని విద్యార్థులు వి.నిహారిక బంగారు పతకం, ఏ.తన్మైశ్రీ బంగారు పతకం, టి.రుతిక బంగారు పథకాలు సాధించగా పెద్దపల్లి జిల్లా కలెక్టర్ శ్రీ కోయ హర్ష అభినందించారు. ఈ కార్యక్రమంలో వెన్నంపల్లి జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్ దయాల్, ఉపాధ్యాయ బృందం, పీఈటి దుర్గాప్రసాద్, కరాటే మాస్టర్ రమేష్ లు పాల్గొని పథకాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.

# రాణి రుద్రమదేవి నేషనల్ అవార్డు అందుకున్న అభయఛారిటబుల్ ట్రస్ట్

**సూర్య యైటింక్లైన్ కాలనీ**



నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ అండ్ సోషల్ జస్టిస్ వారిచే రాణి రుద్రమదేవి నేషనల్ అవార్డు అందుకున్న అభయ చారిటబుల్ ట్రస్టు చైర్పర్సన్ వెల్దికవిత అనంత రాములు ఆదివారం రోజున హన్మకొండలోని కాళోజి కళాక్షేత్రంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ సోషల్ జస్టిస్ చైర్ పర్సన్ ఫౌండర్ గాజుల శ్రీనివాసరావు ఆధ్వర్యంలోఈ అవార్డును ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో చీఫ్ గెస్ట్ గా శ్రీమతి %ఎదీ% నిర్మల గీతాంబా ప్రొఫెసర్ అసిస్టెంట్ సీనియర్ జడ్జ్ అండ్ డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్ , పాల్గొన్నారు నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ సభ్యులు కూచన వేణు పరంజ్యోతి అభయ చారిటబుల్ ట్రస్ట్ సేవలను గుర్తించి వారికి ఈ అవార్డును అందించడం జరిగింది.

# జగిత్యాల టు ఫిలిప్పీన్స్ బియ్యం సరఫరా...

## - ఎక్సోస్టర్ట్ క్వాలిటీ ప్రమాణాలను సాధించిన జగిత్యాల కేఎల్ గ్రూప్స్ రైస్ ఇండస్ట్రీస్
## - 1000 మెట్రిక్ టన్నుల "రా" రైస్ఎగుమతికి ఆర్డర్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర సర్కారుకి ఫిలిప్పీన్స్ ప్రభుత్వానికి మధ్య జరిగిన వాణిజ్య ఒప్పందంలో భాగంగా లక్ష మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ఎగుమతి చేసేందుకు ప్రభుత్వం కార్యచరణ ప్రారంభించింది. దాన్లో భాగంగా పౌర సరఫరాల కమిషనర్ డి ఎస్ చౌహాన్ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లాకు చెందిన కేఎల్ గ్రూప్స్ రైస్ ఇండస్ట్రీ బియ్యాన్ని విదేశీ నాణ్యతతో ఎగుమతి చేసేందుకు పూర్తిస్థాయి ప్రమాణాలతో అర్హత సాధించింది. దీనిలో భాగంగా ప్రభుత్వం ద్వారా మిల్లుకు సరఫరా చేసే ధాన్యం లేవి బియ్యాన్ని విదేశీ ప్రతినిధుల బృందం సూచించిన నిర్దేశించిన మార్గదర్శకాలకు, ప్రామాణికాలకు అనుగుణంగా బియ్యం ఉత్పత్తినీ ఈ రైస్ మిల్లు ప్రారంభించింది. ఈ బియ్యాన్ని తమ దేశానికి






తీసుకు తీసుకువెళ్లేందుకు ముందస్తుగా ఫిలిప్పీన్స్ ప్రతినిధుల బృందం జగిత్యాల జిల్లా తక్కలపల్లి గ్రామంలో గల రైస్ ఇండస్ట్రీని సందర్శించింది. ఫైవ్ పర్సెంట్ బ్రోకెన్ రైస్‌తో సిల్కీ స్మూత్ నెస్ క్వాలిటీతో అక్కడ ఉత్పత్తి చేసిన బియ్యాన్ని పరీక్షించిన బృందం సభ్యులు బియ్యం క్వాలిటీని ప్రశంసించారు. వెయ్యి టన్నుల బియ్యాన్ని తాము నిర్దేశించిన ప్రమాణాలతో సరఫరా చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా అధికారులు, ఫిలిప్పీన్స్ బృందం కలసి రైస్ మిల్లును సందర్శించి బియ్యం ఉత్పత్తిని పరిశీలించారు. 1000 మెట్రిక్ టన్నుల రా రైస్ ఎగుమతికి ప్రభుత్వం ఓకే చెప్పడంతో ఇప్పటికే 400 టన్నుల బియ్యం కాకినాడ పోర్ట్ ద్వారా ఫిలిప్పీన్స్‌కి ఎగుమతి చేశారు. జగిత్యాల జిల్లా నుండి విదేశాలకు బియ్యం సరఫరాకు ప్రభుత్వం ద్వారా అనుమతులు రావడం, విదేశీ కంపెనీల ద్వారా ఆర్డర్లు రావడం బియ్యం వ్యాపారానికి మరింత ప్రోత్సాహాన్ని ఇస్తోందని సివిల్ సప్లై జిల్లా మేనేజర్ జితేందర్, జిల్లా సివిల్ సప్లై అధికారి జితేందర్ రెడ్డిలు పేర్కొన్నారు. ప్రభుత్వం ద్వారా అందిన ఆదేశాలతో జిల్లా యంత్రాంగం, అదనపు కలెక్టర్ బిఎస్ లతా ప్రత్యేక చొరవ, ప్రోత్సాహంతో విదేశాలకు బియ్యం సరఫరా ని నిర్వహిస్తున్నామని కేఎల్ గ్రూప్స్ రైస్ ఇండస్ట్రీ యజమాని కొండ లక్ష్మణ్ తెలిపారు. జగిత్యాల జిల్లా నుండి బియ్యం సరఫరాకు అనుమతులు ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల కమిషనర్ డిఎస్ చౌహాన్, జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లతా, సివిల్ సప్లైస్ అధికారులు జితేందర్, జితేందర్ రెడ్డిలకు ఇండస్ట్రీ యజమాని లక్ష్మణ్ కృతజ్ఞతలు తెలిపారు.



# అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం

**సూర్య, ఇల్లందకుంట**

ఇల్లందకుంట మండలంలోని చిన్న కోమటిపల్లి గ్రామంలో వెలిసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా వేద మంత్రోచ్ఛరణల మధ్య ఘనంగా నిర్వహించారు. శతాబ్దాల చరిత్ర ఉన్న ఇల్లందకుంట మండలంలోని చిన్నకోమటిపల్లి గ్రామంలో స్వయంభుగా వెలసిన లక్ష్మీ నరసింహ స్వామి కల్యాణ మహోత్సవాన్ని ఆలయ కమిటీ సభ్యులు భక్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వయంభు లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా లక్ష్మీనరసింహస్వామిని పట్టు వస్త్రాలతో సర్వాంగ సుందరంగా





అలంకరించి హనుమాన్ దేవాలయంలో ఎదుర్కోళ్లను నిర్వహించి గ్రామంలోని పురవీధుల గుండా కోలాట నృత్యాలు చేస్తూ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ఆలయ పూజారులు ప్రదీప్ శర్మ ఇల్లందకుంట పూజారులు నవీన్ శర్మల ఆధ్వర్యంలో లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ ఘట్టాన్ని వేదమంత్రోచ్ఛరణల మధ్య కన్నుల పండుగగా వందలాది మంది భక్తులు వీక్షిస్తుండగా జరిపించారు. ఆలయ చైర్మన్ చిట్ల చంద్ర మౌళి దంపతులు, చుక్క అరుణ రాణి రంజిత్ కుమార్, చుక్క రజిత వేణుగోపాల్ స్వామివారికి కల్యాణ పట్టు వస్త్రాలను సమర్పించారు. వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి కళ్యాణాన్ని తిలకించారు. లక్ష్మీనరసింహస్వామి నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. అనంతరం ఆలయంలో అన్న ప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చెట్ల చంద్రమౌళి, వైస్ చైర్మన్ ముడెడ్ల రమేష్,కోశాధికారి చుక్క వెంకటేశ్వర్లు, మహా అన్న ప్రసాద వితరణ చుక్క అరుణ రాణి రంజిత్ కుమార్, కళ్యాణ మండపం టెంట్ హౌస్ సామాగ్రి దాదా చుక్క రజిత వేణుగోపాల్, ఆలయ ఆర్చ్ అలంకరణ దాత జవ్వాజి వాణి వేణు, డైరెక్టర్లు చిట్ల శ్రీనివాస్, మూడెడ్ల రమేష్, మూడేళ్ల శ్రీనివాస్, నెల్లి శేషు ,బుర్ర రఘు, కొత్తపల్లి శంకర్,గూడెపు రమేష్,మారేపల్లి రాజయ్యతో పాటు గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.



## ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు

**సూర్య ఎలిగేడు**



జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశాలు ప్రకారము 10-03-2025 నుంచి 14-03-2025 జరుగుతున్న ఐదవ రోజు జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజున ఎలిగేడు మండల పరిధిలో ఉన్న సుల్తానా పూర్, నర్సాపూర్, నారాయణ పల్లి, ఎలిగేడు గ్రామాల్లో జరుగుతున్న పారిశుద్ధ్య, మంచి నీటి నిర్వాహణ, సిగ్రిగేషన్ షెడ్ నిర్వాహణకు సంబందించి జరుగుతున్న పనులను ఎంపీడివో భాస్కర్ రావు, ఎంపీవో ఆరీఫ్ జరుగుతున్న పనులను పరిశీలించి సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మల్యాలలో తాళం వేసిన ఇంట్లో చోరీ

**సూర్య మల్యాల**




తాళం వేసిన ఇంట్లో గుర్తుతెలియని వ్యక్తులు చోరికి పాల్పడిన ఘటన మల్యాల కేంద్రంలో మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలం కేంద్రానికి చెందిన షేక్ హరిఫ్ గురువారం తాళం వేసి కుటుంబ సభ్యులతో కలిసి జగిత్యాలలోని బంధువుల ఇంటికి వెళ్లారు. మంగళవారం ఉదయం 10 గంటలకు కుటుంబ సభ్యులతో ఇంటికి చేరుకున్న హరిష్ ఇంటి తాళం పగలగొట్టి ఉండడంతో గమనించిన హరిఫ్ పోలీసులకు ఫిర్యాదు చేయగా ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఇంటిని పరిశీలించారు. ఇంట్లోని బీరువాల్లో 5 తులాల బంగారం 25 వేల చోరీకి గురైనట్టు బాధితులు తెలిపారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్టు ఎస్సై నరేష్ తెలిపారు.

## నూకపల్లి డబుల్ బెడ్ రూమ్ ఏరియాలో సమస్యలు పరిష్కరించాలి

**- ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి కాలనీవాసుల వినతి**

**సూర్య జగిత్యాల**



జగిత్యాల అర్బన్ కాలనీ డబుల్ బెడ్ రూమ్ ఏరియాలో సమస్యలను పరిష్కరించాలని కాలనీవాసులు మంగళవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. కాలనీ పక్కన ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్ నుండి వచ్చే పొగ వల్ల కాలనీ వాసులకు ఇబ్బందిగా ఉందని దీన్ని వేరే చోటికి తరలించాలని వారు ఎమ్మెల్సీని కోరారు. అలాగే నీటి సమస్య తీవ్రంగా ఉందని దీంతో కాలనీవాసులం నీటి కోసం చాలా ఇబ్బందులు పడుతున్నామని, వేసవి కాలం మరింత జటిలం కాకుండా అధికారులకు తగు ఆదేశాలివ్వాలని వారు జీవన్ రెడ్డిని కోరారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రజావాణి లో జిల్లా కలెక్టర్ ను కలిసి విజ్ఞప్తి చేశామని జగిత్యాల అర్బన్ కాలనీవాసులు స్వామీ, కిషోర్, గంగాధర్, శివాజీ, జే.శైలజ, ఖలీల్, జగిత్యాల అర్బన్ కాలనీవాసులు, కమిటీ సభ్యులు తెలిపారు.

## విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు

**సూర్య ఇబ్రహీంపట్నం**



రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమంలో భాగంగా డాక్టర్ మౌనిక ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల, మోడల్ స్కూల్లో ఇబ్రహీంపట్నంలో విద్యార్థిని విద్యార్థులకు సమగ్రమైన కంటి పరీక్షలు నిర్వహించి కంటి చూపుతో బాధపడుతున్న వారికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డాక్టర్ అనిల్ కుమార్ వైద్యాధికారి, తహశీల్దార్ జి.ప్రసాద్, ఆర్ బి ఎస్ కే వైద్యాధికారి డాక్టర్ పవన్, ఫార్మసిస్ట్ మాధవి, సి హెచ్ ఓ విజయభాస్కర్, ఏ ఎన్ ఎం సోనీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా శ్రీ లక్ష్మీవెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం మంగళవారం కన్నుల పండుగగా జరిగింది. మంగళ వాయిద్యాలతో, భక్తులు గోవిందా నామస్మరణ, జై శ్రీమన్నారాయణ అంటూ భజనలు చేస్తుండగా ఆలయ అర్చకులు జగన్మోహన్చార్యులు, వేద పండితులు మరన్గంటి కళ్యాణ చార్యులు వేద మంత్రోచ్చారణలతో స్వామి వారి కళ్యాణం కన్నులపండుగగా జరిగింది. ఈ సందర్భంగా భక్తులు స్వామి వారికి ఓడిబియ్యం సమర్పించారు. అనంంతర స్వామివారిని తులాభారం చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమ్మానికి హాజరైన భక్తులందరికీ అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బోడుగం మల్లారెడ్డి, సురకంటి నాగిరెడ్డి, సామల్ల వేణు, అనుపురం చిన్న లింబాద్రిగౌడ్, రఘు నాథ చార్యులు, కనపర్తి శ్రీనివాస్, ఉట్నూరి గంగాధర్, గ్రామ పెద్దలు, సీనియర్ నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## తాగు, సాగు నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి

**- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**సూర్య ధర్మపురి**



రానున్న ఎండాకాలం దృష్టిలో ఉంచుకొని సాగునీరు, తాగునీరుకు ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలని ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మంగళవారం తహసిల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రంలో తాగు, సాగునీరుకు ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని నీటిపారుదల శాఖ, మైనింగ్, మిషన్ భగీరథ, ఎమ్మార్వో, ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్, అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, ధర్మపురి ఎమ్మార్వో కృష్ణ చైతన్య, ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బడ్జెట్‌లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలి

## - డాక్టర్ ప్రసన్న హరికృష్ణ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి అధిక నిధులు కేటాయిస్తు విద్యార్ధులకు మౌలిక వసతులు కల్పించాలని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా పోటీ చేసిన డాక్టర్ ప్రసన్న హరికృష్ణ విజ్ఞప్తి చేసారు. మంగళవారం కరీంనగర్‌లోని ఆయన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మానవ వనరులు అభివృద్ది చెందాలంటే విద్యా, ఆరోగ్యం, ఉపాధి రంగాలకు అధిక నిధులు కేటాయించాలన్నారు. నీళ్లు, నిధులు, నియమాకాలు ఏజెండాగా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నప్పటికి గత 10 సంవత్సరాలుగా విద్యారంగానికి చాలిచాలని నిధులు కేటాయించడం శోచనీయమన్నారు. దేశ సగటు బడ్జెట్ నిధులు విద్యారంగానికి 14.7 శాతం కేటాయిస్తుంటే మన రాష్ట్రంలో గత 10 సంవత్స రాల కాలంలో కేవలం సగటున 6.6 శాతం నిధులు కేటాయిస్తే ప్రస్తుత ప్రభుత్వం గత సంవత్సర బడ్జెట్‌లో ఒక శాతం పెంచి 7.75 కేటాయించి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందన్నారు. పాఠశాలల్లో విద్యార్ధులు వాష్ రూమ్‌లకు వెళ్లాలంటే క్యూలో నిలుచొనే దుస్థితి ఉందన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు విద్యారంగ అభివృద్దికి తమ బడ్జెట్‌లో రెండంకెల నిధులు కేటాయిస్తుంటే మన రాష్ట్రంలో అందులో సగం కూడ కేటాయించక పోవడాన్ని ఆయన ఏద్దేవా చేసారు. మానవ వనరుల పెంపులో విద్య,వైద్యం పాత్ర ఎనలేనిది అని అన్నారు.దక్షిణ భారత్‌లోని అంధ్రప్రదేశ్, కర్నాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రంలో డబుల్ డిజిట్ సంఖ్యలో విద్యా రంగానికి నిధులు కేటాయిస్తే మన రాష్ట్రంలో మాత్రం సింగిల్ డిజిట్ కేటాయింపులు చేయడం శోచనీయమన్నారు. కాంగ్రెస్ పార్టీ తన మ్యానిఫెస్టోలో పొందుపరిచిన విధంగా విద్యారంగానికి ఈ బడ్జెట్లో 15 శాతం నిధులు కేటాయించాలని, విద్యాసంస్ధల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, మానవ వనరుల అభివృద్దికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేసారు.ఈ కార్ర్యమంలో ప్రసన్న హరిక్రిష్ణ టీం సభ్యులు పాల్గొన్నారు.



# విగ్రహాల ఆవిష్కరణకు ప్రభుత్వం చొరవ తీసుకోవాలి

## - బిఆర్ఎస్ రాష్ట నాయకులు దేవేందర్ రెడ్డి

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలో గత రెండేళ్ల క్రితం ఏర్పాటు చేసిన మహనీయుల విగ్రహాలకున్నటువంటి ముసుగులను తొలగించి, ఆవిష్కరణ చేసేలా ప్రభుత్వం భాధ్యత తీసుకోవాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి డిమాండ్ చేసారు. అంబేద్కర్, జగ్జీవన్ రాం విగ్రహల ముసుగులను తొలగించాలని డిమాండ్ చేస్తూ మండలంలోని అన్నీ రాజకీయ పార్టీలు, కుల సంఘాలు, ప్రజాసంఘాలతో ఏర్పడిన జేఏసి ఆధ్వర్యంలో కొనసాగుతున్న రెండవ రోజు రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని దేవేందర్ రెడ్డి సందర్శించి సంఘీభావాన్ని వ్యక్తం చేసారు. గత ప్రభుత్వం లో నాటి ఎమ్మెల్యే రసమయి ఒక సంకల్పం తో ఏర్పాటు చేసిన మహనీయుల విగ్రహలను ఆవిష్కరణ చేయకుండా ఒక ఉన్నతాధికారి అడ్డుకోవడం వల్లే ఈ సమస్యకు పరిష్కారం దొరకడం లేదని అన్నారు.నుస్తులాపూర్ సొసైటీ చైర్మన్ గుజ్జుల రవీందర్ రెడ్డి, ఎంఆర్పిఎస్ రాష్ట్ర నాయకులు బోయిని కొమురయ్య, మాతంగి లక్ష్మణ్, కనకం రాములు, పొన్నం అనిల్, పాశం అశోక్ రెడ్డి, గుజ్జుల ప్రణీత్ రెడ్డి,చింతం శ్రీనివాస్, గొట్టిముక్కల తిరుపతి రెడ్డి,బూట్ల శ్రీనివాస్ దీక్ష శిబిరాన్ని సందర్శించి మద్దతు ప్రకటించారు. జేఏసి కన్వీనర్‌లు దుండ్ర రాజయ్య, మాతంగి శంకర్, సుగుర్తి జగదీశ్వరాచారి, వంతడుపుల సంపత్,అంబాల సతీష్ లతో పాటుగా వివిధ పార్టీలకు చెందిన సీనియర్ నాయకులు ఎల్కపల్లి సంపత్, సము ద్రాల లక్ష్మణ్, పార్నంది జలపతి, ఉప్పులేటి రాజు,తాటిపెల్లి సంపత్, కొయ్యడ మురళి,గాజ సాగర్,అలువాల కూమార్, కామెర వెంకటేష్, చెన్నబోయిన రవి, మాతంగి రాజమల్లు,జేజేల సంపత్,కొమ్ము సంపత్, గొల్లపెల్లి మల్లేశం గౌడ్, తుర్పాటి అజయ్, ఇనుకొండ నరేష్, అలువాల రాజశేఖర్, మేకల మహేష్, పబ్బ తిరుపతి పాల్గొన్నారు.



# కాట్రపల్లి కాంగ్రెస్ అధ్యక్షుడిగా శ్రీనివాస్

**సూర్య, హుజురాబాద్ రూరల్**

హుజురాబాద్ మండలం కాట్రపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా కోమటి శ్రీనివాస్ ను ఎంపిక చేసినట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొల్లూరు కిరణ్ తెలిపారు. గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధుల విజయానికి కలిసికట్టుగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ నాయకులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# NOTICE

Before the Sole Arbitrator appointed under section 84 of the Multistate credit Co-op Society **Act 2002 Shri.A.R.RATHI.**

**Disputant:** Godavari Urban Multistate Credit Co-Op Society Ltd, Nanded M.S.C.S/C.R/818/2013.

**VERSUS**

**Opponents:**

| Sr.No. | Case No | Name of Opponent | Name and Address of opponent to whom summons has been surved | Date | Amount of Claim |
|---|---|---|---|---|---|
| 1. | ARBI/PDP290/2024 | **Victor Immanuel Manda** R/o.H.No.1-2-107,Pragathi Nagar, Peddapalli,Tq. Dist. Peddapalli. | **1. Victor Immanuel Manda** H.No. 1-2-107,PragathiNagar, Peddapalli, Tq.Dist. Peddapalli.<br>**2. Immanuel Venkataiah Manda** H.No.1-2-107,Pragathi Nagar, Peddapalli, Tq. Dist. Peddapalli.<br>**3. Pravalika Victor Manda** H.No. 1-2-107,PragathiNagar, Peddapalli, Tq. Dist. Peddapalli. | 22/03/2025 | Rs.7,10,635/- |

With reference to the above, it is to inform you that Central Government of India under their Notification has empowered State of Maharashtra by Commissioner for Co-operation. Ihave been appointed as Sole Arbitrator for Godavari Urban Multistate Credit Co-operative Society Ltd., Nanded State of Maharashtra under the powers conferred by notification dated 24/02/2003. You are directed to appear on 22/03/2025 in between 12:00pm to 03:00pm and file defence in person or through Advocate before Arbitral Officer Godavari Urban Multistate Credit Co-operative Society Ltd, Nanded, 'Sahakarsurya", 2nd Floor, Opp.MSEB Stores, Purna Road, Taroda Naka, Nanded-431605.

Please note that if you do not appear and fail to file your defence on or before on the above date, the claim will be heard and decided ex-parte in your absence.

**A.R.RATHI.**
Arbitrator

# జిల్లా జడ్జిని కలిసిన నూతన పోలీస్ కమిషనర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ నూతన పోలీసు కమీషనర్‌గా భాదత్యలు తీసుకున్న గౌస్ ఆలం ఐపీఎస్ మంగళవారంనాడు కరీంనగర్ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్, సెషన్స్ జడ్జి బి. ప్రతిమని జిల్లా కోర్టులోని ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసి, పూల మొక్కను అందజేసారు.అనంతరం కమీషనరేట్ వ్యాప్తంగా కోర్టులో పెండింగ్‌లో గల కేసుల వివరాలపై చర్చించారు.

# పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ఆందరూ బాగుండాలి

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**



పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా బాగుండాలని తిమ్మాపూర్ మండల బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి అన్నారు. మన్నెంపల్లి గ్రామం లోని ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో గత నాలుగు రోజుల నుండి జరుగుతున్న పెద్దమ్మ తల్లి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం బీజేపీ నాయకులతో పాటుగా స్థానికులు పెద్దమ్మ తల్లిని సందర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. పెద్దమ్మ తల్లి కి వస్త్రాలు సమర్పించి గ్రామంలో పాడి పంటలు, పశు సంపద తో పాటుగా ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని పెద్దమ్మ తల్లిని కోరుకున్నట్లు బీజేపీ నాయకులు పేర్కొన్నారు.ముదిరాజ్ అధ్యక్షులు గీకురు మల్లయ్య, గోదనం సాయిలు,స్థానిక బీజేపీ నాయకులు గొల్ల గణేష్, కొయ్యడ శ్రీనివాస్ గౌడ్,గడ్డం శ్రీనివాస్ రెడ్డి, కామెర రవి,వెంకటేష్, కందుకూరి వెంకటేష్, అరుకాల సత్తయ్య, పాములగారి రాజ్ కుమార్, గొల్ల శ్రీనివాస్, బీనపల్లి రాజయ్య, కందుకూరి నరేందర్, దేవరాజ్, కొలిపాక మల్లేశం,స్వామి, కొలకాని రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాలిక మృతి

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామంకు చెందిన బండారి రమ్య (14) అనే బాలిక తీవ్ర అనారోగ్యానికి గురై మంగళవారం మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. బండారి పెద్ద రమేష్-సంపూర్ణ దంపతుల కుమార్తె రమ్య గ్రామంలో పదవ తరగతి చదువుతుంది. ఇటీవల ఆమెకు జ్వరం రావడంతో వైద్యం చేయించుకున్న తర్వాత తగ్గింది. కాగా సోమవారం తిరిగి జ్వరం రావడంతో చికిత్స నిమిత్తం మంగళవారం ఆసుపత్రికి వెళ్లే లోపే మార్గమధ్యంలో ఆమె మృతి చెందింది. రమ్య మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి.

# గ్రూప్2 ఫలితాలలో స్టేట్ 95వ ర్యాంకు సాధించిన సాయి ప్రశాంత్ రెడ్డి

**సూర్య, ఇల్లందకుంట**



తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మంగళవారం రిలీజ్ చేసిన గ్రూప్ 2 ఫలితాలలో ఇల్లందకుంట మండలానికి చెందిన కాంతాల మల్లారెడ్డి-రజిత దంపతుల కుమారుడైన కాంతాల సాయి ప్రశాంత్ రెడ్డి స్టేట్ 95వ ర్యాంకు సాధించాడు. వ్యవసాయ కుటుంబానికి చెందిన సాయి ప్రశాంత్ రెడ్డి మొన్నటి గ్రూప్ 4 ఫలితాలలో కూడా ఉద్యోగం సంపాదించాడు. గ్రామీణ ప్రాంత వ్యవసాయ కుటుంబానికి చెందిన సాయి ప్రశాంత్ గ్రూప్ 2 లో స్టేట్ 95వ ర్యాంకు సాధించడం పట్ల గ్రామ ప్రముఖులు బంధుమిత్రులు విస్ డమ్, చాణిక్య విద్యాసంస్థల యాజమాన్యాలు శుభాకాంక్షలు తెలియజేశాయి.

# గడువు లోగా ఎల్ఆర్ఎస్ చెల్లిస్తే రాయితీ

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మున్సిపల్ పరిధి, లోని ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు ఈనెల 31 లోగా ఎల్ఆర్ఎస్ రుసుమును చెల్లిస్తే ప్రభుత్వం ఇచ్చే రాయితీ వర్తిస్తుందని హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కె. సమ్మయ్య అన్నారు. మంగళవారం హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయంలో ఎల్ఆర్ఎస్ పై అధికారులతో లే ఔట్ ప్లానర్స్‌తో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు ఈనెల 31 లోగా ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించాలని అన్నారు. గడువులోగా చెల్లించిన వారికి ప్రభుత్వ రాయితీ వర్తిస్తుందని, ఒకవేళ రుసుము చెల్లించిన వారి దరఖాస్తు తిరస్కరణకు గురైతే చెల్లించిన డబ్బులు ఉండి 10 శాతం డబ్బులు తగ్గించి మిగతా డబ్బులు కట్టిన వారి అకౌంట్ లోకి పంపించడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ భూపాల్ రెడ్డి, టిపిఓ అశ్విని గాంధీ, వినయ్, ప్లానర్ నలువాల వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదమరిస్తే...అంతే..!

## - అధికారుల నిర్లక్ష్యం ప్రజలకు ప్రాణ సంకటం - పట్టించుకోని అధికారులు

**సూర్య,రాయికల్**

ఆదమరిచారో అంతే.. గోతిలో పడాల్సిందే. అధికారుల నిర్లక్ష్యం ప్రజల పాలిట శాపంగా పరిణమించింది.రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో పెద్ద చెరువు నుండి రాయికల్ పట్టణ ఫిల్టర్ బెడ్ వరకు వీటిని తరలించే క్రమంలో మిషన్ భగీరథ పైప్ లైన్ లో లీకేజ్ కారణంగా మరమ్మత్తుల కోసం చెరువుకు వెళ్లే మార్గంలో పెద్ద పెద్ద గుంతలు తీసి, ప్రమాద సూచికలు లేకుండా లోతైన గుంతలు తీసి తవ్వారు. సమీప కాలనీ ప్రజలు,చేపల వేటకు వెళ్లే గంగ పుత్రులు నిత్యం అవసరాల కోసం చెరువు వద్దకు వెళ్లే క్రమంలో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. గుంతలు తవ్వి పూడ్చకపోవడంతో పశువులు పిల్లలు ప్రమాదాలకు గురవుతున్నారని కాలనీవాసులు వాపోతున్నారు.అధికారులు వెంటనే స్పందించి మరమ్మతులు వెంటనే చేపట్టి, గుంతలు పూర్చాలని, లేని యెడల కనీసం పని వద్ద ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.



# విద్యతో పాటు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

## - జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా -అవకాశాలను అందిపుచ్చుకుని విద్యార్థులు చదువులో రాణించాలి

## -విద్యార్థులకు కంటి అద్దాలను పంపిణీ చేసిన కలెక్టర్

**సూర్య రాజన్న సిరిసిల్ల..**

ఉత్తమ భోధన అందించడంతో పాటు, విద్యార్థుల ఆరోగ్యం పట్ల రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు.మంగళవారం సిరిసిల్ల పట్టణంలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలికల గురుకుల విద్యాలయాన్ని సందర్శించి, దృష్టి లోపం ఉన్న విద్యార్థులకు కంటి అద్దాలను పంపిణీ చేశారు. జాతీయ అంధత్వ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఆర్.బి.ఎస్.కె. మొబైల్ హెల్త్ బృందాలు జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లోని విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించగా, జిల్లాలో మొత్తం 2,010 మంది విద్యార్థులు దృష్టి లోపంతో బాధపడుతున్నారని నిర్ధారించారు. ఇందులో ఈరోజు జిల్లా వ్యాప్తంగా 338 కంటి అద్దాలను పంపిణీ చేయడం జరిగిందని, అవసరమైన వారికి శస్త్ర చికిత్సల కోసం హైదరాబాద్ లోని సరోజిని కంటి ఆసుపత్రికి పంపడం జరిగిందని జిల్లా కలెక్టర్ కు జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా.రజిత వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు తమకు వచ్చే అవకాశాలను సద్వినియోగం చేసుకుని చదువులో ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యను అభ్యసిస్తున్న వారి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి, మౌలిక సదుపాయాలు కల్పిస్తుందని పేర్కొన్నారు.



అనంతరం దృష్టి లోపం ఉన్న విద్యార్థులకు కలెక్టర్ కంటి అద్దాలను అందజేశారు. తదనంతరం విద్యాలయంలోని తరగతి గదులను, కిచెన్, స్టోర్ రూమ్ ను కలెక్టర్ పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అనే వివరాలను విద్యార్థులను అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే తనకు తెలియజేయాలని విద్యార్థులకు సూచించారు. ఇంటర్మీడియట్, పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులతో మాట్లాడి పరీక్షలు ఎలా రాస్తున్నారు అని అడిగారు. విద్యార్థులతో నిత్యం సాధన చేయించాలని ఉపాధ్యాయులను కలెక్టర్ ఆదేశించారు.కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా.సంపత్, ఆర్.బి.ఎస్.కె. ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.నయీం జహా, మెడికల్ ఆఫీసర్ కృష్ణవేణి, తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## - పల్లె దావఖాన కు శంకుస్థాపన - విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ - ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**సూర్య - కథలాపూర్**

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. మండలంలోని తాండ్రియాల గ్రామంలో పల్లె దావఖాన, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అదనపు తరగతి గది నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అనంతరం మాట్లాడారు. గత పదేళ్లుగా నిర్లక్ష్యంగా మారిన విద్యలో మార్పు తీసుకువచ్చి పేద విద్యార్థులకు మంచి విద్యను అందించాలని ప్రభుత్వం ముందుకుపోతుందని,విద్యార్థులు సమయంను వృదా చేయకుండా కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని అన్నారు.రూ: 20.లక్షలతో పల్లె దావాఖాన,రూ: 12 లక్షలతో అదనపు తరగతి గది నిర్మాణం చేయడం విద్యార్థుల యోగ క్షేమాలు చూసుకునే భాధ్యత ప్రభుత్వాముదని అన్నారు. వైద్య పరంగా పేద ప్రజలకు మెరుగైన వసతులు కల్పించడంలో ప్రభుత్వం ముందుందని, అందులో భాగంగానే పల్లె ధావఖాన నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందని అన్నారు. రాళ్లవాగు ప్రాజెక్టు ద్వారా మండల రైతులకు సాగు నీరు అందించాడానికి కాలువల మరమ్మత్తుల నిర్మాణం కొనసాగుతుందని చెప్పారు. పాఠశాలలో విద్యార్థులకు టాయిలెట్, అదనపు తరగతి లేక ఇబ్బంది పడుతున్నామని ప్రభుత్వ విప్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించి వెంటనే జిల్లా కలెక్టర్ తో మాట్లాడి రూ ఐదు లక్షల టాయిలేట్ల నిర్మానంకు, రూ: 15 లక్షలు అదనపు తరగతి గది కి గంబీర్ పూర్ పాఠశాల ప్రహరీ గోడ, టాయి లెట్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారు. గంబీర్ పూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆర్ బి ఎస్ కె వారి ఆద్వర్యంలో కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఆనంతరం గంబీర్ పూర్ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి, తక్కళ్ళపల్లి శ్రీ ఆండాళ్ సమేత శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పూండ్ర నారాయణ రెడ్డి, కాంగ్రెస్ మండల నాయకులు తొట్ల అంజయ్య, చెదలు సత్య నారాయణ, నాగరాజు,అజీమ్,గడిల గంగా ప్రసాద్, చారి, కల్లెడ గంగాధర్, పిడుగు తిరుపతి రెడ్డి, బైర మల్లేశం, వెగ్యరపు శ్రీహరి, వర్ధి నేని లింగరావ్, న్యావనంది శేఖర్, ఆకుల సంతోష్, ఆకుల శంకర్, ప%శ్రీ%జాల సత్యనారాయణగౌడ్, స్వామి రెడ్డి, వాకిటి రాజ రెడ్డి, రాధ కృష్ణ తదితరులు ఉన్నారు.







# లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణానికి పట్టు వస్త్రాలు సమర్పించిన కలెక్టర్ సత్యప్రసాద్

**సూర్య ధర్మపురి:**



దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన ధర్మపురి క్షేత్రంలో జరుగుతున్న శ్రీ లక్ష్మీనరసి ంహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం నిర్వహించిన స్వామివారి కళ్యాణ మహోత్సవానికి జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ప్రభుత్వ ప్రతినిధిగా స్వామివారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పిం చారు. బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఘట్టమైన స్వామివారి కళ్యాణ మహో త్సవానికి కలెక్టర్ కుటుంబ సమేతంగా హాజరై స్వామివారిని దర్శించు కున్నారు. దేవస్థాన సాంప్రదాయం ప్రకారం మంగళ వాయిద్యాలతో వేదమంత్రాలు మధ్యన వారికి పూర్ణకుంభ స్వాగతం పలికారు. అర్చకులు, వేద పండితులు వేదమంత్రాలు పఠిస్తుండగా ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి స్వామి వారికి తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆశీర్వచన మంటపంలో అర్చకులు వారిని శేష వస్త్రంతో సత్కరించి స్వామివారి చిత్రపటం, ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఇఓ సంకటాల శ్రీనివాస్, వేద పండితులు బొజ్జ రమేష్, అర్చకులు నంబి శ్రీనివాస్, బొజ్జ సంతోష్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.

# జడ్.పి.హెచ్.ఎస్ విద్యార్థినికి బంగారు పతకం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఇంటర్నేషనల్ షావోలిన్ కుంగ్ ఫు, పెద్దపల్లి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి టోర్నమెంటులో కరీంనగర్ జిల్లా గంగాధర మండలం ఒద్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని తపస్విని బంగారు పతకం సాధించింది.ఈ టోర్నమెంట్లో ఏడు రాష్ట్రాలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు, తెలంగాణలోని పలు జిల్లాల విద్యార్థులు పాల్గొనగా తపస్విని కుంగ్ ఫు 14 సంవత్సరాల విభాగంలో బంగారు పతకం సాధించింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి విద్యార్థిని తపస్విని అభినందించారు. ఈ కార్యక్రమంలో గంగాధర మండల విద్యాధికారి ప్రభాకర్ రావు, ప్రధానోపాధ్యాయులు శ్రీ వేణి, విజయ లక్ష్మి పాల్గొన్నారు.

# కొండగట్టు పవిత్రోత్సవాలో పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య మల్యాల**

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలోని మంగళవారం పవిత్రో త్సవాలను ఆలయ అర్చకులు అధికారుల ఘనంగా నిర్వహించారు ఈ పవిత్రోత్సవాల్లో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొని ప్రత్యేక పూజలు చేస్తారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి ముత్యంపేట మాజీ సర్పంచ్ బత్తినిశ్రీనివాస్ గౌడ్ మాజీ జెడ్పిటిసి దారం ఆదిరెడ్డి వెల్మ లక్ష్మారెడ్డి యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శనిగారపు తిరుపతి, నేరెళ్ల సతీష్ రెడ్డి రాజనర్సింగరావు నల్ల తిరుపతిరెడ్డి నరసింహారెడ్డి ,సింగిల్ విండో చైర్మన్ చంద్రశేఖర్ తాళ్లహరినాథ్ ముధం శ్రీనివాస్, మర్రి లక్ష్మణ చారి, దూడం రామాంజనేయులు, తాళ్ల హరినాథ్ బివి రమణ, సుల్తాన్ సుదర్శన్, కోటపల్లి బాబు, మహిపాల్ రావు పృధ్వీరాజ్ మారుతి ,కిషన్ రెడ్డి పొన్నం సాయి, తదితరులు పాల్గొన్నారు.



# కమనీయం.. రమణీయం శివపార్వతుల కళ్యాణం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మల్యాల గ్రామంలోని శ్రీ విశ్వేశ్వర స్వామి శివాలయం 8వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహి ంచారు. వార్షికోత్సవ సందర్భంగా నిర్వహించిన శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా కమనీయ రమనీయంగా నిర్వహిం చారు. భక్తులు వార్షికోత్సవ సందర్భంగా ఉదయం నుంచే ఆలయంలో ప్రత్యేక పూజలు,రుద్ర



అభిషేకాలు నిర్వహించారు.ఆలయ అర్చకులు నిట్టూరి సతీష్ శర్మ ఆధ్వర్యంలో శివపార్వతుల కల్యాణం అంగరంగ వైభవం నిర్వహించారు. స్వామివారికి లెక్కల కవితా -శ్రీనివాస్ రెడ్డి, కామిడి పద్మ -శ్రీనివాసరెడ్డి దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. శివపార్వతుల కల్యాణం తిలకించడానికి అధిక సంఖ్యలో మహిళలు గ్రామస్తులు హాజరయ్యారు. ఉత్సవమూర్తులను వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డి, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, సింగిల్ విండో వైస్ చైర్మన్ కామిడి సంధ్య వెంకట్ రెడ్డి ,మాజీ సర్పంచ్ జక్కే రవీందర్ తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం కాసర్ల స్వయం ప్రకాష్ రెడ్డి, రంగు వెంకటేశ్వర్లు అన్నదానం



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివాలయం కమిటీ అధ్యక్షులు కాసర్ల మల్లారెడ్డి, ఉపాధ్యక్షులు బసవత్తుల జ్ఞానేంద్ర చారి, కోశాధికారి ఉప్పుల రమేష్, కాసర్ల సాగర్ రెడ్డి, సంజీవరెడ్డి, ఎర్రబాటి రవి, బూసి సదాశివరెడ్డి, కునారం రమేష్,శీలం మల్లారెడ్డి,గ్రామస్తులు మహిళలు తదితరులు ఉన్నారు.

# మంథని నియోజకవర్గం లో ఇసుక లారీల బంద్ ఏమైంది సారూ ?

**- రెండు రోజులకే ఇసుక బంద్ చేస్తా అంటివి. - 15 నెలలు గడిచిన లారీలను ఆపవయితివి.- ఇంకెంత మంది ప్రాణాలు బలికావాలి?**

**- బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శెంకేషి రవిందర్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఎన్నికలకు ముందు తాము అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే ఇసుకను బంద్ చేస్తా అంటివి ఇచ్చిన మాటకు కట్టుబడవా అని మంత్రి శ్రీధర్‌బాబును బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శెంకేషి రవిందర్ సూటిగా ప్రశ్నించా రు. మంగళవారం సెంటినరీ కాలనీ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికలకు ముందు ప్రజలను రెచ్చగొట్టి మీ తాతముత్తాతల ఆస్తి ఇసుకను బీఆర్ఎస్ నాయకులు కొల్లగొడు తున్నరు అంటివి మరి ఇప్పుడు ఈ ఇసుక ఎవరి ఆస్థి, ఇప్పుడు ఎవరు కొల్లగొడుతు న్నారని ఆయన విమర్శిం చారు. ఎన్నికలకు ముందు అమలు సాధ్యం కాని ఆరు గ్యారంటీల మాదిరి గానే మంథని ప్రజలను మభ్యపెట్టేందుకు తాము గెలిచిన రెండు రోజుల్లోనే లారీలను ఆపేయిస్తా అని పదిహేను నెలలు గడిచినా ఇంకా ఎందుకు



ఆపడం లేదని ఆయన ప్రశ్నించారు. మహదేవ్‌పూర్ నుండి కమాన్‌పూర్ వరకు ఇసుక లారీలు మరణ మృదంగం మోగిస్తుంటే నిత్యం వరుస ప్రమాదాలతో అనేక మంది ప్రాణాలు కోల్పోతు న్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బొమ్మాపూర్‌లో, అడవిసోమన్‌పల్లిలో, కాటారం మండల కేంద్రంలో, రామయ్యపల్లెవద్ద వరుస ప్రమాదాలు చోటుచేసుకోగా సోమవారం కమాన్‌పూర్ వద్ద జరిగిన ప్రమాదంలో పోలీసుల కళ్ల ముందే కలవచర్ల కు చెందిన దొంతుల వాణి అక్కడికక్కడే మృత్యువాత పడిందన్నారు.

ఇంకెంత మంది ప్రాణాలు బలైతే ఇసుకను బంద్ చేస్తారని, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు అక్కడ మానేరులో ఒక్కటంటే ఒక్క క్వారీ కూడా నడవకుండా చర్యలు చేపడితే ఆ పని మీకెందుకు సాధ్యపడటం లేదని ఆయన నిలదీశారు. ఇప్పటికైనా ఇచ్చిన మాట ప్రకారం ఇసుక క్వారీలను బంద్ చేసి ఇసుక రవాణా ఆపకపోతే రాబోయే రోజుల్లో ప్రజలే మీకు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, రైతుబంధు అధ్యక్షుడు మేదరవేని కుమార్‌యాదవ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కాపురవేన భాస్కర్, మాజీ ఎంపీటీసీ ధర్మల రాజసంపత్, నాయకులు కన్నూరి శ్రీశైలం, దామెర శ్రీనివాస్, మాచీడి సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గ్రమైక్య సంఘంలో ఆకారణంగా తొలగించారు

**సూర్య మంథని రూరల్**



మంథని మండలంలోని గోపాల్ పూర్ గ్రామ వసుంధర గ్రామైక్య సంఘమునకు వి.ఓ.ఎ గా పనిచేస్తున్న గొరిగే జయసుధ అనే నన్ను ఆకరణంగా తొలగించారని మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.మహిళలు కొంతమంది నేనంటే గిట్టని వారు ఫిర్యాదు చేశారని, పెద్దపల్లి డిఆర్డిఏ నుండి ఎలాంటి విచారణ చేయకుండానే నన్ను విధుల నుండి తొలగించారని వివోఏ జయసుధ వాపోయారు. నేను ఎలాంటి అవినీతి అక్రమాలకు పాల్పడలేదని ఆమె తెలిపారు. నేనంటే పట్టనీ వారు ఎలాంటి ఆధారం లేకుండా చేసిన ఆరోపణలు పరిగణించి నన్ను ఉద్యోగం నుండి తొలగించారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. వివోఏ నాలుగు నెలల జీతం రూ. 20 వేల పడగానే గౌతమి మండల సమైక్య అధికారి, ఏపిఎం పద్మ చెక్ బుక్స్ దగ్గర పెట్టుకొని రూ. 15 వేలు ఏదో స్కూటీ స్కీమ్ అని కలిమి స్వర్ణలత అనే మహిళకు ఫోన్ పే ద్వారా పంపించమని ఒత్తిడి చేసి ఐకెపి ఆఫీసులో ఏడుగురు మంది ఐకెపి ఎపిఎం పద్మకు తల రూ.15వేల కట్టడంతో ఏపిఎం పద్మకు స్కూటీ వచ్చిందని వివోఏ తెలిపారు. నా ఆరోగ్యం బాగా లేనందున నా డబ్బులు రూ.15 వేల నాకు కావాలని అడిగితే నన్ను డబ్బులు అడుగుతావని నన్ను టార్గెట్ చేసి నాపైన కోపంగా ఇవన్నీ చేస్తుందని పై అధికారులు వీటిపై విచారణ జరిపి నాకు ఉద్యోగం ఇప్పించాలని ఎలాంటి విచారణ కైనా నేను సిద్ధంగా ఉన్నానని వివోఏ జయసుధ తెలిపారు. పేద గిరిజన మహిళనైన నాపై అకారణంగా ఆరోపణలు చేస్తూ తొలగించిన వారిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఉద్యోగం మళ్ళీ ఇప్పించాలని ఆమె కోరారు.

# ప్లాంట్ పూర్తయితే ఏటా రూ.300 కోట్ల లాభాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఈ ఒప్పందం ప్రకారం బి.హెచ్.ఇ.ఎల్. సంస్థ 800 మెగావాట్ల అల్ట్రా సూపర్ క్రిటికల్ థర్మల్ విద్యుత్ కేంద్రానికి సంబంధించి బాయిలర్స్, టర్బైన్స్, జనరేటర్ల (బి.టీ.జి.) ఏర్పాటుతోపాటు అన్ని రకాల సివిల్ తదితర అన్ని నిర్మాణాలను 48 నెలల్లో అనగా నాలుగేళ్లలో పూర్తి చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం సింగరేణి సంస్థ 2016లో పూర్తయిన 1200 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రం విజయవంతంగా నడుస్తూ కంపెనీకి ప్రతి ఏడాది సుమారు 450 కోట్ల రూపాయల వరకు లాభాలను ఆర్జించి పెడుతుంది. ఇప్పటివరకు ఈ ప్లాంటు సుమారు 70 వేల మిలియన్ యూనిట్ల విద్యుత్ ను రాష్ట్ర అవసరాలకు అందించింది. ఈ నేపథ్యంలో సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం పలుమార్లు దేశంలో రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న థర్మల్ విద్యుత్ కేంద్రాలలో కెల్లా అత్యధికంగా ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్ (పీ.ఎల్.ఎఫ్.) సాధిస్తూ జాతీయ స్థాయిలో గుర్తింపు పొందింది. ఈ ప్లాంట్ పనితీరుపై సంతృప్తిని వ్యక్తం చేస్తూ ఇదే ప్రాంగణంలో సింగరేణి సంస్థ మరో యూనిట్ స్థాపించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. దీంతో ఈ కొత్త ప్లాంట్ కు టెండర్ ప్రక్రియ పూర్తి చేసి నిర్మాణ పనులకు ఒప్పందం కుదుర్చుకోవడం జరిగింది. ఈ ప్లాంట్ పూర్తయితే సింగరేణి సంస్థ కు ఏడాదికి మరో 300 కోట్ల రూపాయల వరకు లాభాలు చేకూరే అవకాశం ఉంది. ఇది సింగరేణి ప్రగతికి ఎంతో దోహదపడుతుంది.

### రాజస్థాన్ సింగరేణి పవర్ ప్లాంట్ కు ఇద్దరు అధికారుల బదిలీ

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ రాజస్థాన్ లో నిర్మిస్తున్న పవర్ ప్లాంట్ కు ఇద్దరు అధికారులను బదిలీ చేస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. న్యూఢిల్లీ లో పనిచేస్తున్న డిజిఎం అవినాష్ దూబే ను, మందమర్రి కేకే ఓసీపీ లో పనిచేస్తున్న రాహుల్ గుప్తా ను పవర్ ప్లాంట్ కు బదిలీ చేస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది.

# ఎస్టీపిపి 800 మెగావాట్ల పవర్ ప్లాంట్ 40 నెలల్లో పూర్తి చేయాలి

**-వచ్చే నెలలో పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలి**

**-ప్లాంట్ నిర్మాణానికి బి.హెచ్.ఇ.ఎల్. తో ఒప్పందం సందర్భంగా సీఎండీ ఎన్.బలరాం**



**సూర్య, సెంటినరీ కాలనీ**

మంచిర్యాల జిల్లా జైపూర్ వద్ద గల 1200 మెగావాట్ల సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్ర ప్రాంగణంలో మరో 800 మెగావాట్ల అల్ట్రా సూపర్ క్రిటికల్ థర్మల్ ప్లాంట్ నిర్మాణానికి ఇప్పటికే టెండర్లు పూర్తి కాగా సోమవారం సాయంత్రం ఈ నిర్మాణ పనులకు సంబంధించి ప్రభుత్వ సంస్థ అయిన భారత్ హెవీ ఎలక్ట్రికల్ లిమిటెడ్ (బి.హెచ్. ఇ.ఎల్.) తో సింగరేణి సంస్థ ఒప్పందం కుదుర్చుకుంది. హైదరాబాద్ సింగరేణి భవన్ లో జరిగిన ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ తరఫున సీఎండీ నేనావత్ బలరాంతో పాటు డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్ (ఆపరేషన్స్), ఎల్.వి.సూర్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్) ఎస్.డి.ఎం.సుభాని, సింగరేణి విద్యుత్ విభాగం ఉన్నతాధికారులు, బి.హెచ్.ఇ.ఎల్. నుంచి జనరల్ మేనేజర్ మరియు హెడ్ పార్థసారథి దాస్, జీఎం జోగేష్ గులాటి, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎండీ నేనావత్ బలరాం మాట్లాడుతూ.. గరిష్టంగా నాలుగు సంవత్సరాల్లో పూర్తి చేయాలని ఒప్పందం ఉన్నప్పటికీ, 40 నెలల్లోనే పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఇందుకు అనుగుణంగా వచ్చే నెల నుంచే పనులు ప్రారంభించాలన్నారు. ఇచ్చిన షెడ్యూల్ లోపే పనులు పూర్తయ్యేలా నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. పవర్ ప్రాజెక్టు ప్రాంగణంలో అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, వాటిని వినియోగించుకుని త్వరితగతిన ప్లాంట్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా బీహెచ్ఈఎల్ జీఎం అండ్ హెడ్ పార్థసారథి దాస్ మాట్లాడుతూ...సింగరేణి పవర్ ప్లాంట్ ను అతి ప్రాధాన్య ప్రాజెక్టుగా తమ బోర్డు నిర్ణయించిందని, ఈ నేపథ్యంలో పనులను వెంటనే ప్రారంభిస్తామన్నారు. గతంలో చేపట్టిన 1200 మెగావాట్ల ప్రాజెక్టులో ఎదురైన సమస్యలను ముందే అధిగమించేలా ప్రణాళికలు రూపొందించినట్లు వెల్లడించారు.

# రైతులు పొలం పనులలో విద్యుత్ తో జాగ్రత్తగా ఉండాలి

**-పొలం బాటలో విద్యుత్ అధికారులు**

**-100 కే.వి ట్రాన్స్ఫార్మర్ ను ప్రారంభించిన ఎస్.ఈ మాధవరావు, డీ.ఈ ప్రభాకర్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రైతులు పొలం పనులలో విద్యుత్తుతో జాగ్రత్తగా వ్యవహరించాలని పెద్దపల్లి జిల్లా ఎన్.పి.డీ.సీ.ఎల్ విద్యుత్ ఎస్.ఈ కంకటి మాధవరావు అన్నారు.

రామగిరి మండలం కలవచర్ల గ్రామంలో మంగళవారం ఎన్.పీ.డీ.సీ ఎల్ విద్యుత్ శాఖ అధికారులు పొలం బాట కార్యక్రమం నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా ఎస్.ఈ కంకటి మాధవరావు మంథని డివిజన్ డీ.ఈ వెగ్గలం ప్రభాకర్ పొలం బాటలో పాల్గొని, రైతులతో ముచ్చటించారు. ఓవర్ లోడ్ తగ్గించడానికి ఈ ప్రాంతంలో నూతన వంద కే.వి ట్రాన్స్ఫార్మర్ ను ఎస్.ఈ, డి.ఈ లు కలిసి ప్రారంభించారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి, రైతులకు రక్షణ చర్యలను అధికారులు వివరించారు. ప్రతి రైతు తొందరపడి విద్యుత్ విషయంలో అజాగ్రత్తగా ఉండవద్దని వారు కోరారు. ముఖ్యంగా ఫ్యూజ్ పోయినప్పుడు విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించాలని, స్వతహాగా ఫ్యూజ్ వేసుకోవద్దని వారు కోరారు. సర్వీస్ వైర్ కు జాయింట్ ఉండవద్దని కోరారు. నాణ్యతమైన కెపాసిటర్లు ఏర్పరచుకోవాలని కోరారు. పీవీసీ బాక్స్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. రైతులకు విద్యుత్ సమస్యలపై ఇబ్బందులు ఉంటే తమ ప్రాంతంలోని అధికారులకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ.డి.ఈ కనకయ్య, రామగిరి ఏ.ఈ కోరండ్ల మహేందర్ రెడ్డి,సబ్ ఇంజనీర్ కుమ్మరికుంట.సతీష్, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ సీతాల. శ్రీనివాస్, లైన్ ఇన్స్పెక్టర్ అప్పసి. నాగరాజు, లైన్ మెన్ లు ఆకుల శ్రీనివాస్, బంగారు శివకుమార్, ఏ.ఎల్.ఎం లు తిప్పిరిశెట్టి రమేష్, ఈశ్వరోజు ప్రభాకర్, అన్ మ్యాన్ లు గుండా.చందు లక్ష్మణులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన శ్రీలక్ష్మీవెంకటేశ్వర స్వామి ఆలయం

**- కోలిచినవారికి కొంగు బంగారంగా నిలుస్తున్న స్వామివారు - రాతికట్టడాలతో అతి పురాతన ఆలయం గా ప్రసిద్ధి**

**- నేటి మొదలు మూడు రోజులపాటు బ్రహ్మోత్సవాలు - జాతర ఏర్పాటు పనుల్లో ఆలయ కమిటీ సభ్యులు**

**సూర్య ఇబ్రహీంపట్నం**

దాదాపు ఐదు వందల సంవత్సరాల కాలం నాటి ఆలయాలలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం ఒకటిగా ప్రసిద్ధి చెందింది. ఆలయం రాతితో ఏర్పాటు చేయబడి ఆలయ గర్భాలయం శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామివారి మూలవిరాట్ ముడుమిటర్ల పోడవుతోపాటు స్వామివారి కుడి భాగాన గోదాదేవి అమ్మవారి రెండుమిటర్ల, స్వామివారి ఎడమ భాగాన రామను జులవారి రాతి విగ్రహాలు కొలువుదీరి ఉన్నాయి. ఈ ఆలయంలో 12 మంది ఆళ్వారులు, సాలగ్రామాలు, గర్భాలయం పైన పద్మవ్యూహం తో రాతితో చెక్కబడ్డాయి. వివరాల్లోకి వెళితే ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామానికి చెందిన అతి పురాతన ఆలయం శ్రీ లక్ష్మీ వెంకట శ్వర స్వామి ఆలయం గోదావరి నదితిరన ఉంది ఈ ఆలయం ప్రతి సవత్సరం వార్షికంగా హెూలీ కి మూడు రోజుల ముందు నుండి. దేవాల య కమిటీ, గ్రామాభివృద్ధి కమిటీ గ్రామ ప్రజల సహాయ సహకారాలతో ఉత్సవాలు జరుగుతాయి. కొన్ని సంవత్సరాలుగా నిర్మల్ జిల్లా ఖానాపూర్ యజ్ఞర్చకులు చక్రపాణి వాసుదేవాచార్యలు ,చక్రపాణి నరసింహమూర్తి చార్యులు లచేతుల మిదుగా ఆలయంలో స్వామివారికి అభిషేకాలు, యజ్ఞము, ఆలయ బలిహరణం కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలు అలయ అర్చకులు మంత్రరాజం శ్రీనివాస్ చార్యులు,మంత్రరాజం జానకిరామ చార్యుల చే నిర్వహిస్తారు. ఈ ఆలయ ప్రాంగణంలో నవగ్రహ మండపం ,యజ్ఞ మండపము, కళ్యాణ మండపము, తులసి కోట, శివపార్వతుల ప్రతిరూపమైన రావి,వేప,ఉసిరి చెట్లు భక్తుల పుజలు అందుకుంటున్నాయి. ఈ ఆలయానికి కోరిన కోరికలు తీర్చే దేవుడిగా ప్రసిద్ధి చెంది ఉమ్మడి కరీంనగర్ ,ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల నుండి బ్రహ్మోత్సవాలకు వేలాది సంఖ్యలో భక్తులు తరలి వస్తున్నారు. భక్తుల సౌకర్యార్థం మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాలను ఆలయ కమిటీ, గ్రామాభివృద్ధి కమిటీల ఆధ్వర్యంలో ఉత్సవాలకు ఎర్పాట్లు పుర్తిచేసి భక్తులకు అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు సిద్ధంగా చేశారు.

## బ్రహ్మోత్సవాల్లో భాగంగా రోజువారి కార్యక్రమాలు ఇలా ఉన్నాయి...

12/03/2025 బుదవారం ఉదయం ఎనిమిది గంటలకు ఆలయంలో గోదావరి జలాలతో అభిషేకాలు అనంతరం నిత్యవిధి ఆరాధనం,స్వస్తి వాచనం, దేవతామూర్తుల స్థాపనలు, అగ్ని ప్రతిష్ట, హెూమము, ధ్వజారోహణం, గరుడపెల్లి, ఆలయ బలిహరణం అనతరం నిత్యవిది కార్యక్రమాలు

13/03/2025 గురువారం ఉదయం ఎనిమిది గంటలకు ఆలయంలో గోదావరి జలాలతో అభిషేకాలు,స్వామి వారి ములవిరాట్ కు పులభిషెకం అనంతరం నిత్యవిధి ఆరాధనం,స్వస్తి వాచనం, దేవతామూర్తుల స్థాపనలు, హెూమము, నిత్య పూర్ణాహుతి ,బలిహరణం అనంతరం ఆలయ నిత్యవిది కార్యక్రమాలు

14/03/2025 శుక్రవారం ఎనిమిది గంటలకు గోదావరి జలలు, పంచామృత అభిషేకాలు స్వామి వారికీ నిర్వహించిన అనంతరం, నిత్యస్వస్తి వచనం ,యజ్ఞము పూర్ణాహుతి కార్యక్రమం అనంతరం వెంకటేశ్వరస్వామి అలివేలుమంగా పద్మావతి అమ్మవారు గ్రామ ప్రదక్షణ ఎదుర్కోలు మహెూత్సవం అనంతరం కల్యాణ మండపంలో అలివేలు మంగమ్మ ,పద్మావతి శ్రీలక్ష్మి వెంకటేశ్వరస్వామి వారికీ అర్చకులు చేతుల మీదుగా కళ్యాణం జరిపీచబడుతుంది.అనతరం స్వామివారి భక్తులకు గ్రామఅభివృద్ధి కమిటీ, దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం, రాత్రికి స్వామివారి రథము గ్రామంలో ఊరేగింపు ప్రదక్షిణ, అనంతరం అర్చకులకు పండితులకు సన్మాన మహెూత్సవ కార్యక్రమం జరుగనుంది.



### అతి పురాతన ఆలయంగా గుర్తింపు

**- చక్రపాణి నరసింహమూర్తి చార్యులు యజ్ఞ అర్చాకులు**

గోదావరిన తీర ప్రాంతంలో దాదాపు 500 సంవత్సరాల పైబడి శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మించినట్లు ఇక్కడి ఆలయ కట్టడాలు చూస్తే అర్థమవుతుంది మా పూర్వీకులు ఈ ఆలయం ప్రసిద్ధిని గురించి వివరించారు ఆలయంలో దర్శించిన వారికి ఎంతో ఆనందదాయకంగా ఉంటుంది.

### భక్తులకు కొంగు బంగారంగా వెంకటేశ్వర స్వామి

**- ఆలయ అర్చకుడు..మంత్రి రాజం శ్రీనివాసు చార్యులు**

శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి ఐదు వందల సంవత్సరాల చరిత్ర ఉన్నట్లు పండితులు అంచవేశారు. ఈ ఆలయానికి వచ్చి మొక్కులు చెల్లించుకున్నావారికీ వారు అనుకున్న కోరికలు నెరవేర్చే దేవుడిగా ప్రసిద్ధి చెందింది. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

### గ్రామస్తుల సహకారంతో బ్రహ్మోత్సవాలు

**- బర్మా మల్లయ్య ఆలయ కమిటీ చైర్మన్**

ప్రతి సంవత్సరం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు హెూలికి మూడు రోజుల ముందు నుండి ప్రారంభమై హెూలితో ముగుస్తాయి. ఈ ఆలయంలో బ్రహ్మోత్సవాలు గ్రామస్తులు పూర్తి సహకారం తోపాటు, ప్రతి సంవత్సరం దాతల సహకారం ఉంటుంది. వచ్చే భక్తుల కోసం కమిటీ ద్వారా అన్ని ఏర్పాట్లను చేశాము.

## పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవాలను విజయవంతం చేయండి

**సూర్య మంథని**



ఏప్రిల్15న మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో 1975 సం లో ఇంటర్మీడియట్ చదువుకున్న బ్యాచ్ వారి స్వర్ణోత్సవాలను విజయవంతం చేయాలని మంథని విద్యార్థి యువత వ్యవస్థాపక అధ్యక్షుడు కొండేల మారుతి కోరారు. మంగళ వారం పూర్వ విద్యార్థి యువత కార్యాలయంలో చంద్రుపట్ల సుధాకర్ రెడ్డి అధ్యక్షతన పోరెడ్డి వెంకటరెడ్డి ముఖ్య అతిధి గా పాల్గొన్ని ఎప్రిల్ 15 వ తేదీన నిర్వహించే స్వర్ణోత్సవాల పోష్టర్లను ఆవిష్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఆనాటి విద్యార్థులు మూడున్నర దశబ్దాల అపూర్వ సమ్మేళనం జరిగిన వైభవం గూర్చి వక్తులు ప్రశంషించారు. 250 మంది చదువుకున్న ఆనాటి విద్యార్థులు స్వర్ణోత్సవాలలో కుటుంబ సభ్యులతో హజరు కావాలని నిర్ణయించారు. విద్యార్థి లోకం నాటి నుండి వర్తమాన దశ వరకు సామాజిక స్రవంతి మేళవించేలా తగు కార్యాక్రమం కార్యాచరణ కు క్యాలెండరు ఈ వారంలో ఆవిస్కరించ నున్నామన్నారు.ఈ సమావేశంలో కోమురోజు శ్రీనివాస్, అంబటి నర్సింగరావు, బోగోజు శ్రీనివాస్, షరీఫోద్దీన్, నారమల్లకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వకీల్ పల్లి గని ని సందర్శించిన డైరెక్టర్ కొప్పుల

**సూర్య, సెంటినరీ కాలనీ**




ఆర్జీ–2 ఏరియా వకీల్ పల్లి గనిలో డైరెక్టర్ (ప్లానింగ్ %ఇ% ప్రాజెక్ట్స్) కొప్పుల వెంకటేశ్వర్లు సందర్శి ంచారు. వారు ముందుగా సర్వే ప్లాన్ ద్వారా గనిలో నడుస్తున్న కంటిన్యూస్ మైనర్ మరియు ఎల్ హెచ్ డి పని స్థలాలను, పని పరిస్థితులను, ఉత్పత్తి, ఉత్పాదకతల గురించి సంబంధిత అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య మరియు అధికారులతో కలిసి మరమ్మత్తులు పూర్తి చేసుకున్న కంటిన్యూస్ మైనర్ యంత్రాన్ని తనిఖీ చేశారు. త్వరగా ఉత్పత్తికి వినియోగం లోనికి వచ్చే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. అలాగే రిపేర్ లో బంకర్ పనులను కూడా పరిశీలించి బొగ్గు రవాణా సకాలంలో జరిగే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ నరసింహ రావ్, ఏజెంట్ ఏ.నెహ్రూ, మేనేజర్ రవి కిరణ్, డీజీఎం వర్క్ షాప్ ఎర్రన్న, గ్రూప్ ఇంజనీర్ చంద్ర శేఖర్, సర్వేయర్ రైమత్అలీ, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, ఫిట్ ఇంజనీర్ ఫణి కుమార్, డివైపిఎం శ్యామ్ ప్రసాద్, కంటిన్యూస్ మైనర్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమము

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ–2 డివిజన్ ఆరోగ్యశాఖ వారి ఆధ్వర్యంలో ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య ఆదేశాల మేరకు ప్రపంచ కిడ్నీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్జీ–2 ఏరియా సెక్టార్– 3 డిస్పెన్సరీ నందు ఆరోగ్య అధికారిణి డా.పద్మ కిడ్నీ వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మన శరీరంలో అన్ని అవయవాల కన్నా కిడ్నీలు మూత్రపిండాలు అద్భుతమైనవి మనం సంపూర్ణమైన ఆరోగ్యంగా జీవించడానికి ఇది ఎంతో కీలకమైన పాత్ర వహిస్తాయి రక్తంలోని విష పదార్థాలను వ్యర్థ పదార్థాలను ఎక్కువగా ఉన్న నీటిని తొలగిస్తాయి. రక్తాన్ని ఫిల్టర్ చేయడమే కాక శుద్ధి చేస్తాయి. రక్తపోటును నియంత్రిస్తాయి ఎముకల పటిష్టతను కాపాడుతాయి ఎర్ర రక్త కణాల తయారీలో ముఖ్యపాత్ర వహిస్తాయని డాక్టర్ పద్మ తెలిపారు. కిడ్నీలు సరిగా పని చేయాలంటే నిత్యము వ్యాయామము రక్తపోటు, గ్లూకోజులు నిలువలను స్థిరంగా ఉంచుకోవడం ఉప్పు వినియోగం తగ్గిస్తూ పొగాకు ఉత్పత్తుల వాడకూడదని సూచించారు. అలాగే రోజుకు 4 నుంచి 6 లీటర్ల నీళ్లు త్రాగాలని, నొప్పి నివారణ మందులు అధికంగా తీసుకోకుండా ఉండాలని వారు తెలిపారు. ప్రతి సంవత్సరం మార్చి నెలలో రెండవ గురువారం ప్రపంచ కిడ్నీ దినోత్సవం గా పాటించడం జరుగుతోందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డా.మహిపాల్, సానిటరీ ఇన్స్పెక్టర్ రామకోటి, వైద్య సిబ్బంది మరియు ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## యూనివర్సల్ పాఠశాలకు ఇన్స్పైర్ అవార్డ్స్.

**సూర్య పాలకుర్తి.**



మండలంలోని యూనివర్సల్ పాఠశాల కు చెందిన పలువురు విద్యార్థులు ఇన్స్పైర్ అవార్డ్స్ కు ఎంపికయ్యారు. ఈ మేరకు మంగళవారం ఎంఈఓ విమల చేతుల మీదుగా పాఠశాలకు చెందిన విద్యార్థులు సర్టిఫికెట్స్ అందుకున్నారు. భారత ప్రభుత్వానికి చెందిన సైన్స్ అండ్ టెక్నాలజీ డిపార్ట్మెంట్ వారి నేషనల్ ఇన్నోవేషన్ విభాగం నిర్వహించిన పోటీలలో పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచారు. పాఠశాలకు చెందిన అల్తాఫ్ అనే విద్యార్థి చూపిన ఉత్తమ ప్రతిభకు పదివేల రూపాయల నగదును కూడా ఇన్స్పైర్ యాజమాన్యం అందజేసింది. తమ పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు ఇన్స్పైర్ అవార్డుకు ఎంపిక కావడం పట్ల పాఠశాల రెస్పాండెంట్ ఇస్మాయిల్ హెచ్ఎం అఫ్జల్ సంతోషం వ్యక్తం చేశారు కాగా విద్యార్థుల ప్రతిభను ఎంఈఓ విమల అభినందించారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

**-ఏరియా సేవా అధ్యక్షురాలు బండి వనజ వెంకటయ్య**


**సూర్య, సెంటినరీ కాలనీ**



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆర్జీ–2 ఏరియా సేవా అధ్యక్షురాలు బండి వనజ వెంకటయ్య అన్నారు. ఆర్జీ–2 ఏరియాలో సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఈ నెల 12 వ తేదీన ఎన్ సీఓఏ క్లబ్ నందు ఉదయం 10.00 గంటలకు నిర్వహించనున్నట్లు ఏరియా సేవా అధ్యక్షురాలు బండి వనజావెంకటయ్య తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించడానికి మహిళా దినోత్సవ ఖ్యాతిని పెంపొందించే విధంగా మహిళలతో సాంస్కృతిక కార్యక్ర మాలు, ఆటపాటలు మొదలైన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతు ందని ఏరియా సేవా అధ్యక్షురాలు బండి వనజా వెంకటయ్య తెలిపారు. అలాగే మహిళా ఉద్యోగులకు, ఏరియాలోని అన్నీ కాలనీ మహిళలకు ఆటల పోటీల విజేతలకు బహుమతులు అందించడం జరుగుతుందని వారు తెలిపారు. కావున ఈ కార్యక్రమానికి మహిళలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు.

## కొత్త బ్రేకర్లను ప్రారంభించిన విద్యుత్ ఎస్ఈ మాధవరావు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలంలో రామయ్యపల్లి 33/11 సబ్ స్టేషన్ లో మంగళవారం కొత్త బ్రేకర్ లను పెద్దపల్లి జిల్లా ఎన్.పి.డి.సీ.ఎల్ విద్యుత్ ఎస్.ఈ కంకటి మాధవరావు ప్రారంభించారు. మూడు ఫీడర్స్ ఉండడం వలన వేసవికాలంలో కరెంటు పోవద్దు, ప్రజలకు ఇబ్బంది కావద్దనే ఉద్దేశముతో, మరో రెండు కొత్త బ్రేకర్లను పెట్టి ఛార్జ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ.డి.ఈ కనకయ్య, రామగిరి ఏ.ఈ కోరండ్ల మహేందర్ రెడ్డి, సబ్ ఇంజనీర్ కుమ్మరికుంట సతీష్, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ సీతాల శ్రీనివాస్, లైన్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్, అప్పని నాగరాజు, లైన్ మెన్ లు రమేష్, ఆకుల శ్రీనివాస్, బంగారు శివకుమార్, ఏ.ఎల్.ఎం లు తిప్పిరిశెట్టి రమేష్, ఈశ్వరోజు ప్రభాకర్, అన్ మ్యాన్ లు గుండా.చందు లక్ష్మణులు పాల్గొన్నారు.

# సమస్యలు రాజ్యమేలుతుంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వం చోద్యం చూస్తుంది

## - బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

**సూర్య, వీణవంక**

గ్రామాల్లో సమస్యలు రాజ్యమేలుతుంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వం చోద్యం చూస్తుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఎద్దేవా చేశారు. మంగళవారం వీణవంక మండలంలో ఈజీఎస్ నిధులతో చేపట్టిన రహదారి నిర్మాణ పనులను గంగాడి కృష్ణారెడ్డి స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా నేడు గ్రామాల్లో అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, గ్రామాలకు ఈజీఎస్ నిధులే నేడు పెద్దదిక్కుగా మారాయని, గ్రామాల్లో అంతర్గత రహదారుల అభివృద్ధి నిర్మాణం కోసం కేంద్రం సొమ్ము కేటాయిస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం ఈజీఎస్ పనులు తమ ఘనత అన్నట్టు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తూ కాంగ్రెస్ సోకులు పడుతుందని కృష్ణారెడ్డి ఘాటుగా విమర్శించారు. జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం ప్రజలను మభ్య పెట్టడానికి కాంగ్రెస్ అనేక ప్రయత్నాలు





చేస్తుందని అన్నారు. స్థానిక సంస్థలను ముఖ్యంగా గ్రామపంచాయతీలను ఉత్సవ విగ్రహంల కాంగ్రెస్ ప్రభుత్వం మార్చిందని ఆయన దుయ్యబట్టారు. భారతదేశంలో స్థానిక సంస్థలకు, గ్రామపంచాయతీలకు ప్రజా ప్రతినిధులు లేని ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమేనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనా తీరుతో నేడు అనేక గ్రామాలు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయని, గ్రామ పాలన వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ గ్రామీణ ఉపాధి హామీ పనులే నేడు గ్రామాలకు శరణ్యంగా మారాయని అన్నారు. ఉపాధి హామీ పనులతోనే గ్రామాల్లో రహదారులు, డ్రైనేజీలు, వీధి దీపాలు, మరుగుదొడ్లు, డంపు యార్డ్, పల్లె ప్రకృతి వనాలు, స్మశాన వాటికలు లాంటివి పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరుగుతున్నాయని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అడ్డగోలుగా హామీలిచ్చి, ఆరు గ్యారంటీలతో ప్రజలను మభ్యపెట్టి మోసం చేసిన కాంగ్రెస్ సర్కార్ నేడు మళ్లీ గ్రామ ప్రజలను మోసం చేయడానికి అనేక రాజకీయ డ్రామాలు చేస్తుందని మండిపడ్డారు. ప్రస్తుతం ఈజీఎస్ నిధులతో గ్రామాల్లో జరుగుతున్న అంతర్గత రహదారులు, ఇతర పనులను కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధిగా చిత్రీకరించుకుంటూ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేయడానికి సిగ్గుండాలని అన్నారు. గ్రామాల్లో, మండలాల్లో అభివృద్ధి పనుల విషయంలో కాంగ్రెస్ చేస్తున్న డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారని, జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన తప్పిదాలను, మోసాలను కప్పిపుచ్చుకోవడానికి ప్రతినిత్యం అనేక రాజకీయ డ్రామాలు చేస్తుందని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో వీణవంక భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్, జిల్లా కార్యదర్శి సిహెచ్ నరసింహ రాజు, ఆదిరెడ్డి, పెద్ది మల్లారెడ్డి, గొడుగు వినోద్, శ్రీనివాస్ యాదవ్, దాసరి భాస్కర్, శ్రీనివాస్ రెడ్డి, సిహెచ్ కొండల్ రెడ్డి, ముత్యాల రవీందర్, తిరుమల్, మారం తిరుపతిరెడ్డి, హరీష్, ఉట్ల కుమార్, మహంకాళి శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు కర్రె నాని, మోటం శ్రీనివాస్, పూదరి అనిల్, కర్ర రమణా రెడ్డి, కొలిపాక శ్రీనివాస్, గూడపు శివ, ప్రశాంత్, రాజు పాల్గొన్నారు.

# సమ సమాజ నిర్మాణంలో విద్య కీలక పాత్ర

## - విద్యార్థులకు ఇంటర్నేషనల్ స్థాయి విద్యను అందించడానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్ లను ప్రారంభిస్తున్న ప్రభుత్వం

## - ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య, గంగాధర**

సమస్య సమాజ నిర్మాణంలో విద్య కీలక పాత్ర పోషిస్తుందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను ఏర్పాటు చేస్తున్న సందర్భంగా గంగాధర మైనార్టీ బాలికల పాఠశాలలో కృతజ్ఞత సభను ఏర్పాటు చేసిన సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచాన్ని మార్చగల శక్తి ఒక విద్యకు మాత్రమే ఉందన్నారు. సామాన్యుడిని సమాజంలో గొప్ప వ్యక్తిగా ఎదగడానికి తోడ్పాటును అందించేది విద్య ఒక్కటే.తెలంగాణ రాష్ట్రంలోని విద్యార్థులందరికీ ప్రపంచ స్థాయి విద్యను అందించాలన్న సంకల్పంతో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో



ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఏర్పాటు చేస్తోందన్నారు దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో రూ. 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ కాన్సెప్టును ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. గత పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన బిఆర్ఎస్ పార్టీ విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసింది, మాటలు చెప్పడమే తప్ప ఆచరణలో విఫలమైందన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, స్వామి వివేకానంద, ఏపీజే అబ్దుల్ కలాం వంటి గొప్పవారు నిరుపేద కుటుంబంలో పుట్టిన సమాజంలో గొప్ప వ్యక్తులుగా ఎదిగారన్నారు. 2వందల కోట్లతో చొప్పదండి నియోజకవర్గంలో ఇంటిగ్రెటెడ్ స్కూల్ ఏర్పాటు అవుతుంది అన్నారు. కార్యక్రమంలో రీజనల్ లెవెల్ కోఆర్డినేటర్ సురేష్, మైనార్టీ గురుకుల ప్రిన్సిపల్ వారుణి మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పద్మశాలీలకు సీఎం రేవంత్ బహిరంగ క్షమాపణ చెప్పాలి

## - పద్మశాలి సంఘం నేతల డిమాండ్

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**

హైదరాబాదులో ఇటీవల అఖిలభారత పద్మశాలి సంఘం, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మహాసభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పద్మశాలీలను అవమానపరిచే విధంగా చేనేత మగ్గంపై కాళ్ళకు షూ వేస్కుకొని కూర్చోవడం పద్మశాలీల మనోభావాలను దెబ్బతీశాయని మంగళవారం రోజున పద్మశాలి రాష్ట్ర నాయకుడు అడిచర్ల రాజు ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని తెలంగాణ చౌరస్తా వద్ద చేనేత మగ్గంను పసుపు నీళ్లతో శుద్ధిచేసి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిచర్ల రాజు మాట్లాడుతూ పద్మశాలిల మనోభావాలను దెబ్బతీసిన సీఎం రేవంత్ రెడ్డి తమ కులస్తులకు బహిరంగంగా




క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాబోయే రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా పద్మశాలులతో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అలాగే పద్మశాలి చేనేతలకు రైతు భీమా తరహాలో చేనేత భీమా సౌకర్యం కల్పించి, సిఎం ప్రకటించిన రుణమాఫీ వెంటనే అమలు అయ్యే విధంగా జీఓ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ పట్టణ పద్మశాలి సంఘం, ప్రధాన కార్యదర్శి వంగర ఆంజనే యులు, కోశాధికారి గజవెల్లి కనకయ్య, ఉపాధ్యక్షులు తేళ్ల చంద్రశేఖర్ ఎలిగేటి శ్రీనివాస్, దుబాల శ్రీనివాస్, గుంజేంటి శివకుమార్, ఘర్దస్ సతీష్, రాష్ట్ర నాయకుడు అడిచెర్ల శ్రీనివాస్, మాసం గణేష్, ఏలిగేటి శ్రీనివాస్ కమలాకర్ మామడాల ప్రభాకర్ సొల్లేటి శుభాష్ దుస సుధాకర్ కొండ రాజు రాజేశం చామనపల్లి పద్మశాలి సంఘం కార్యదర్శి దుడం శ్రీనివాస్, పద్మశాలి నాయకులు, కార్యకర్తలు కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ పునరుద్ధరణ చర్యలు చెప్పట్టడానికి ఎమర్జెన్సీ రీస్టోర్ టీంలు

## - సూపెరింటెండింగ్ ఇంజనీర్ మేక రమేష్ బాబు

**సూర్య, కరీంనగర్ టౌన్**



కరీంనగర్ సర్కిల్ పరిధిలో విద్యుత్ వినియోగదారులందరికి అంతరాయాలు తగ్గించడానికి, యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు చెప్పట్టడానికి ఎమర్జెన్సీ రీస్టోర్ టీంల ను ఏర్పాటు చేశామని సూపెరింటెండింగ్ ఇంజనీర్ మేక రమేష్ బాబు పేర్కొన్నారు.ప్రకృతి వైపరీత్యాలు సాంకేతికంగా విద్యుత్ సమస్యల వలన ఏర్పడే అంతరాయాలను తగ్గించడానికి, బ్రేక్ డౌన్ టీం లను ఏర్పాటు చేసుకున్నామని, ERT వాహనాల ద్వారా జిపిఆర్ఎస్ లొకేషన్ పరంగా వేగంగా వెళ్లి పరిష్కరించేందుకు ఎంతగానో ఈ ERT (ఎమర్జెన్సీ రీస్టోర్ టీం) వాహనాలను ఉపయోగ పడుతున్నాయని తెలిపారు. ఇందులో సంబంధిత మెటీరియల్ అనగా థర్మో విజన్ కెమెరాలు, రంపాలు, టార్చ్ లైట్లు, నిచ్చెనలు, ఇన్సులేటర్లు, కండక్టర్లు మరియు కేబుల్స్ మొదలైనవి ఉంటాయన్నారు. ఈ బ్రేక్ డౌన్ టీం లో ఆరుగురు సభ్యులు ఉంటారని 24/7 అందుబాటు లో ఉంటారాని వివరించారు. అంబులెన్సు తరహాలో వెంటనే లొకేషన్‌కు చేరుకొని సరఫరాను త్వరితగతిన పునరుద్ధరించడానికి దోహదపడుతుందని వివరించారు.వినియోగదారులకు మరింత మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడానికి ఆహర్నిశలు కృషి చేస్తున్నామని, అందుకు తీసుకోల్సిన అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

# ప్రణయ్ హత్య కేసులో కోర్టు తీర్పు హర్షనీయం

**సూర్య, మంథని**



ప్రణయ్ హత్య కేసు విషయంలో నల్గొండ జిల్లా కోర్టు ఇచ్చిన సంచలన తీర్పు పట్ల ప్రజా సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మంథని అంబేద్కర్ చౌరస్తాలో ప్రేమికులు ప్రణయ్ అమృతల చిత్రపటాలను ప్రదర్శిస్తూ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాల క్రితం నల్గొండ జిల్లా మిర్యాలగూడలో కులాంతర వివాహం చేసుకున్న ప్రణయ్ ని అతికిరాతకంగా హత్య చేశారని ఇట్టి విషయంలో జిల్లా కోర్టు సంచలన తీర్పునిస్తూ ఎ 1 నిందితుడు మారుతి రావు గతంలోనే ఆత్మహత్య చేసుకున్నాడని ఎ 2 నిందితునికి ఉరిశిక్ష విధిస్తూ,మిగతా ఆరుగురి నిందితులకు యావజీవ శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చిందని, ఇట్టి తీర్పును స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నామని అన్నారు. కోర్టు తీర్పు కుల దురాహంకారులకు చెంప పెట్టని ఇప్పటికైనా వారికి కనువిప్పు కలుగాలని కోరారు. అదే విధంగా గతంలో మంథని మండలం ఖానాపూర్ గ్రామంలో మంథని మధుకర్ ప్రేమ వ్యవహారంలో పరువు హత్యకు గురయ్యాడని రీ పోస్టుమార్టం రిపోరును కోర్టు బహిర్గతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది రగోతం రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గొర్రేంకాల సురేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాబు రవి, కేవీపీఎస్ జిల్లా నాయకుడు మంథని లింగయ్య, కాంగ్రెస్ నాయకులు బూడిద తిరుపతి, బెజ్జంకి దిగంబర్, అజీమ్ ఖాన్, షరీఫ్ ఉద్దీన్, నాయకులు ఇరుగురాల ప్రసాద్ పాల్గొన్నారు.

# రామాలయాన్ని సందర్శించిన జిల్లా విద్యాధికారి

**సూర్య, గంభీరావుపేట**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని అతి పురాతనమైన 700 ఏళ్ల చరిత్ర గల శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంను జిల్లా ఇన్చార్జ్ విద్యాధికారి జనార్ధన్ రావు ఆదివారం రాత్రి సందర్శించారు. ఆలయంలో స్వామివారిని కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి దేవాలయ చరిత్రను తెలుసుకున్నారు. వీరితో మండల విద్యాధికారి సంటి గంగారం, ఆలయ కమిటీ చైర్మన్ మల్లుగారి నర్సయ్య గౌడ్, ఉపాధ్యాయులు మనోహర్ రెడ్డి, పంతుల వారి శంకర్, పొన్నాల బాలరెడ్డి, బాలకిషన్, ఆలయ కమిటీ సభ్యులు కిషన్, విజేందర్ రెడ్డి, అక్క పెల్లి బాలయ్య, సంతోష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# జాతీయ బీసీ సంఘం గర్జనపల్లి గ్రామకమిటీ ఎన్నిక

**సూర్య, వీర్నపల్లి**

వీర్నపల్లి మండలం గర్జనపల్లిలో గ్రామం లో బీసీ సంఘం నూతన కార్యవర్గం ఇవాళ ఎన్నుకున్నారు.